Regd No. N. 45 / M 3813

విడిప్రతిక ౦-౧-౨

మా గ్రంథాలు తెప్పించుకొనుడు.
ధరలు తగ్గింపబడినవి
ఉచ్చల నాటకం ౮ అణాలు
గయోపాఖ్యానం ౪ ,,
గో. కవుల నంచిక ౧ రూపాయి
నిజాంరాష్ట్రపరిపాలనం ౪ ,,
ఇంకా ఉన్నవి. వివరాలకు
గోలకొండపత్రికకు వ్రాయండి.

గోలకొండ పత్రిక

హిందువుల
పండుగలు
ప్రతివిద్యార్థికి
తెలుసుకొ తగిన
మత చర్యలను గుర్తు
పుటలు ౩౦౦ పైగా పటాలతో
వెల రూ॥ మాత్రమే
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. ౬. ౧౯౬౪ చిత్రభాను భాద్రపద శు॥ ౧౫ (౧౯ ౧-౧౩౫౧ ఫ.) గురువారము ● సంచిక ౬౦

స్టాలిను గ్రాడు ఇంకను ప్రతిఘటించుట

మడగాస్కరులో బ్రిటిషు సేనల పురోగమనము

చైనా

షైకాలో చైనీయ సేనలు పూర్వమునుండి పారిపోవుచుండిన జపానీయ సేనల వెంట తరముకొనిపోవుచు కిన్హ్వాకులగ్నే యదిశలో ఒకచోటికి చేరినవి. కిన్హ్వా కవదముతు జపానీయ సేనలు సెప్టంబరు ౧ వ తారీకున ఎదురుదాడిని ప్రారంభించి కిన్హ్వాకుపడమట నేటిండు దొన్గివరకు చేరినవి. కిన్హ్వాకు వాయవ్యమునందు లాంచియొక్క పడమటి పరిసరములలో ఎదురుదాడి చేయవచ్చిన జపానీయ సేనలు వెనుకకు తరిమివేయబడినవి. లాంచికి వాయవ్యమున అనేక ముఖ్యకేంద్ర స్థానాలను చైనీయులు పట్టుకొనిరి. లాంచిని అంచిన జపానీయులు వెళ్ళిపోవుచున్నారా మోయను చేయుచున్నట్లు కనిపించుచున్నది.

చెంకియాన్గ రాష్ట్రములో నూచేలను రైల్వే జన్క్షనుచుట్టు ఉండిన చైనీయ సేనలు నూచాంగ్కు ఒకకేంద్ర స్థానమును ఆక్రమించుకొనినవి. దక్షిణ హూపేరాష్ట్రములో మియాయాంగ్ సమీపమునుండు చైనీయ సేనలపై జపానీయులు ఆక్రమణ చేయుటకు యత్నించగా జపానీయ సేనలతో నిండియున్న పడవలు నదిమధ్యలో చైనీయులచే ముంచివేయబడినవి.

౧౯౪౨ సెప్టంబరు ౧ వ తారీకున జపానీయ సేనహూంమారియామీదికి దండయాత్ర ప్రారంభించియుండెను. అసంఘటనయొక్క వార్షికోత్సవమును నాయంతటను ఈ సెప్టంబరు ౧ వ తారీకున జరుపబడినవి. ఆసందర్భములో ఒక చైనా ప్రభుత్వాధికారి ఇట్లు చెప్పెను. “ఇప్పటికి మూడుసారి యాలో అనేకము రైల్వే క్రొత్తరేవులు, విమానాశ్రయములు నిర్మింపబడెను. రైలుబాటలు ౩౦౦౦ మైళ్ళు పూర్తిచేయబడినవి. అంతకంటె ఎక్కువరోడ్లు నిర్మించబడినవి. ఈ రైలుబాటలు బాకోవ్స్కీ, బ్లాహోవెస్త చెన్స్క్ మున్నగు స్థావరాలకు ఎదురుగనుండు రష్యాసరిహద్దుకు పోవుచున్నవి.

బర్మాలో మాండలేసమీపముందునదిలో జపానీయ నౌకలపై బ్రిటిషువిమానాలు సెప్టంబరు ౧౬ వ తారీకున బాంబులను వేసినవి.

పసిఫిక్ ప్రాంతము

సాలమనులో ఒక ద్వీపసమీపమున జపానీయులు రెండువారమును ఆస్ట్రేలియనులయొక్కయు గస్తుసేనల మధ్య జరిగిన సంఘర్షణలలో అమెరికాకు కొత్త సహాయబలములు వచ్చి చేరినవి.

రాబౌలు, బూనా, లే, సాలమువాలు మిత్రమండలి వారల విమానాలు సెప్టంబరు ౧౫ వ తారీకున బాంబులను వేసినవి. అంతతారీకున ఇవి కోకోడా లో బూనాల మీద బాంబులను వేసినవి.

సాలమను ప్రాంతములో అమెరికా వారి విమానాలు సెప్టంబరు ౧౬ వ తారీకున తులాగి కి ఉత్తరముగా నుండు శత్రునౌకలపై బాంబులను వేసినవి. ౧౫, ౧౬, ౧౭ తేదులలో కిస్కా వద్ద సముద్రము మీదను ౧౫, ౧౬ తేదులలో గిలో ద్వీపవద్ద సముద్రతీరము మీదను అవి బాంబులను వేసినవి. సాలమను ద్వీపములో దిగిన అమెరికను సేనలకు సహాయబలములు వచ్చిచేరినవి.

దూరప్రాచ్యములో అమెరికా వారి జలాంతర్గాములు ౫ జపానీయ నౌకలను సముద్రములో ముంచివేసినట్లును ౩ జపానీయ నౌకలను దెబ్బగొట్టినట్లును వార్తలు వచ్చినవి.

అల్యూషియన్ దీవులలో కిస్కా హార్బరువద్ద జపాను వారి నౌకల మీదను, విమానాల మీదను అమెరికా వారి విమానాలు సెప్టంబరు ౧౪ వ తారీకున బాంబులు వేయగా జపాను వారి నౌకలు రెండు మునిగినవి, మూడు జలాంతర్గాములు చెడిపోయినవి. వందకు పైగా జపాను సైనికులు నిహతులయిరి.

జపానుశక్తి

ఇదివరలో జపానులో అమెరికా రాయబారిగా పనిచేసినట్టి జోసెఫ్ గ్రూగారు సెప్టంబరు ౧౫ వ తారీకున న్యూయార్కు స్టేటులో సైరక్యూజానందు ఉపన్యసించుచు జపానీయులు పరాజయము ఎదుర్కొనుసమయములో ప్రతిదినమువాడుకొను విశ్వాసములో సగము తగ్గించుకొనియైనను కొనవరకు పోరాడువారేగాని మానుకొనువారు కారనియు, వారలను పూర్తిగా ఓడించిననేగాని పసిఫిక్ ప్రాంతములో సంపూర్ణమైన శాంతిని ఏర్పాటుచేయ వీలులేదనియు చెప్పిరి.

మధ్యధరా సముద్రప్రాంతము

ఉత్తర ఆఫ్రికాలో టోబ్రుకు మెర్సామాత్రూ బార్డియా మున్నగు శత్రువుల స్థావరములలోనుండే స్థలాలపై బ్రిటిషు విమానాలదాడులు ప్రతిరోజు జరుగుచున్నవి. ఈజిప్టు ౧౫ లో ఉభయపక్షములగస్తు సేనలు ప్రతిరోజు అన్ని సంఘర్షణలను చేయుచున్నవి.

మధ్యధరాసముద్రములో సెప్టంబరు ౧౫ వ తేదిన బ్రిటిషువిమానాలు కొన్ని జర్మను సామగ్రినౌకలపై బాంబులను వేయగా వాటిలో నొకటి మునిగినది.

మడగాస్కరు

మడగాస్కరులో ఫ్రెంచి గవర్నరు జనరలు సంధికై యత్నించగా బ్రిటిషువారు సూచించిన షరతులు సమ్మతములు కానందున వాటిని నిరాకరించిరి. ఈసంగతి గతసంచికలో మేము వ్రాసియుంటిమి. సెప్టంబరు ౧౫ వ తారీకున ఉదయము బ్రిటిషు సేనలు మరల పోరాటము ప్రారంభించెను. ౧౫ వ తారీకున అంకాజోబు ను ఆక్రమించి కొద్దిగా దక్షిణమునకు పోయినవి. సంబావేనుమాద బ్రిటిషు సేనలు ఆక్రమించిన దుకలు అక్కడి గవర్నరు అనెట్ గారు దక్షిణమడగాస్కరులోనుండే ఒక పట్టణానికి పీకము తీసుకొనిపోయిరి.

రష్యా

శత్రుసేనలు వచ్చి మీదపడుచుండగవరకు ఊరకుండి, అవి వచ్చిపడినపుడు ఆత్మరక్షణ చేసికొను పద్ధతి కంటె తామేముందు గా శత్రువుపైకి పోయి దెబ్బ తీయుటవల్ల కొంత ఎక్కువ గా తీయుటకు వీలవచ్చునను కారణముచే స్టాలిన్గ్రాడులో రష్యను సేనలు అవిరామముందుకుపోయి జర్మనులపై దెబ్బలను వేయుచుండవలెనని ఆజ్ఞ చేయబడినది. అది మొదలుకొని జర్మనులు స్టాలిన్గ్రాడునగరపు వాయవ్యదిగ్భాగములో రష్యను స్థానములలో జొరబడి ఆక్రమించి నప్పటికిని రష్యనులు ఎదురుదాడులు చేసి జర్మనులను తరిమి పునరాక్రమించుకొనినారు. ఇప్పుడు స్టాలిన్గ్రాడు వీధులలో ఘోరమైన యుద్ధము జరుగుచున్నది. జర్మనులు టాంకులతోను విమానములతోను భయానకముగ పోరుచున్నారు. నగరముపై జర్మను విమానాలు బాంబులను అవిరామముగ కురిపించుచున్నవి. రష్యనులు సైబీరియానుండి క్రొత్త సేనలను సహాయార్థము రప్పించి మహాస్థైర్యముతో ప్రతిఘటించుచున్నారు.

తూర్పుకాకేసస్లో మజ్డోక్ ప్రాంతములోను, నోవోరాసిస్క్ ప్రాంతములోను రష్యనులు ఎదురుదాడులు చేసి జయము గాంచుచున్నట్లు వార్తవచ్చినది. నోవోరాసిస్కుకు ఆగ్నేయదిశలో జర్మనులు ఒకచోట వెనుకకు పోవలసివచ్చినది.

మాస్కో రంగంలో రెజెవ్ ప్రాంతంలో గ్రామములన్నియు యుద్ధరంగమైనవి. పోరాటము ఉధృతముగా సాగుచున్నది.

స్టాలిన్గ్రాడుకు దక్షిణమున డోనునదికిని వోల్గానదికిని మధ్యనుండు జర్మనుసేనలపై రష్యనులు క్రొత్తపోటును ప్రారంభించినారు.

సెప్టంబరు ౧౬ వ తారీకున రష్యనుసేనలు బాల్టిక్ సముద్రతీరము దరి జర్మనుల స్థానములపై దెబ్బతీసి ఉద్దేశ్యముతో మర్మాన్స్కు ౧౫ లో రైలుబాటలకు తీవ్రమైన మోటారు సముద్రశాఖ లోదిగినవి.

వెండెల్ విల్కీ గారు సెప్టంబరు ౧౬ వ తారీకున రష్యాలోని కుయిబిషేవునకు తెహరానునుండి పోయి చేరిరి. అంతతారీకున వారు విమానములో మాస్కోకు చేరిరి. అక్కడి యుద్ధపరిశ్రమాగారములు మున్నగువాటినన్నిటిని చూచిరి.

కుయిబిషేవ్లోనుండు జపానురాజ్యపు రాయబారి జపానుప్రధానినగరమునకు టోకియోకు వచ్చి ప్రభుత్వానికి కావలసిన సమాచారము నివేదించవలెనని కోరబడినారు.

బ్రిటను, జర్మనీల విమానాల దాడులు

బ్రిటనుపై జర్మనుల విమానాల దాడులును, జర్మనీపైనను ఫ్రాన్సు మొదలగు జర్మను హస్తగతమైయున్న యూరోపీయ దేశాలమీదను బ్రిటిషువిమానాల దాడులును ప్రతిరోజు జరుగుచున్నవి. ౧౬ వ తారీకు రాత్రి బ్రిటిషు విమానాలు జర్మనుల వశములోనుండే సముద్రతీరముల సమీపములందు ప్రేలుడుమందుగనులు వేసినవి. ఆసముద్రతీరము నుండి నార్వేకు నావికులను గొనిపోవుచుండు జర్మనునౌకలపై బ్రిటిషు విమానాలు పగలు చిక్కువవు డెబ్బ బాంబులను వేయుచున్నవి. సెప్టంబరు నెల ౧౬ వ తారీకువరకు బ్రిటిషు విమానాలు జర్మనీపై మొత్తము ౫౦౦౦ టన్నుల బాంబులను వేసినవట. కీల్ కెనాలునందు బాల్టిక్ వరకును నార్వేవుండి అట్లాంటిక్ సముద్రతీరము వరకునుగల సముద్రమార్గములయందు బ్రిటిషువిమానాలు మొత్తము ఒక లక్ష పోట్లు ప్రేలుడుమందుగనులను వేసినవట.

బ్రిటనుకు అమెరికానుండి మరికొన్ని సేనలు వచ్చి చేరినవి. అమెరికను పారచూటిస్టులు గూడ వచ్చిచేరినారు.

“అర్జ” యను పేరుగల బ్రిటిషు జలాంతర్గామి నౌక సముద్రమునందు మునిగిపోయినది.

బ్రిటిషు నౌకా భమంత్రి యగు అలెగ్జాండర్గారు సెప్టెంబరు ౧౬ వ తారీకున లండనులో ఉపన్యసించుచు పోయిన ౨౬ నెలలలో బ్రిటిషు వారు కోల్పోయిన యుద్ధనౌకలు విమానవాహక నౌకలు బదులు క్రొత్త నిర్మితములైనవని చెప్పిరి. డిస్ట్రాయరు నౌకలు చాలా పోయినవని యు, కాని వాటికిబదులు అనేకములు క్రొత్తవి సృష్టించబడినవనియు చెప్పిరి.

సెప్టెంబరు ౬ వ తారీకుతో అంతమగు వారములో నార్వే సముద్రతీరమున పోవుచున్న జర్మను నౌకలలో ౪ బ్రిటిషు జలాంతర్గాములచే ముంచబడినవట.

జర్మనులాక్రమించియున్న ప్రదేశాలు

జర్మనులవశంలోనుండు ఫ్రాన్సులో జర్మను సైనికులపై ఫ్రెంచిదేశభక్తులు దౌర్జన్యములు, హత్యలు జరుపబడుచుండునట్లు వార్తలు తెలుపుచున్నవి. వాటికి ప్రతిక్రియగా ౧౧౬ ఫ్రెంచి జనులు జర్మను అధికారులచే మరణదండనకు గురిచేయబడుచున్నారు. ఈ ఫ్రాన్సునుండి పారిపోయి నగరములోని క్రొత్త ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు ఒక సోషలిస్టుపత్రికాజీవి అందరును పోయి డిగాలు పక్షముతో చేరినారు. ఇంతవరకు సాఫీయాలో ఫ్రాన్సు రాజ్యపు రాయబారిగనుండిన జాలీ మొల్లెను గారు కూడ డిగాలుగారితో చేరుటకు పోయినారు.

యుగోస్లావియాలో జర్మనులు ఏర్పాటుచేసిన ప్రభుత్వముపై ప్రజలు అల్లరులు చేయుచున్నారు. జర్మనులు కఠినచర్యలను మరణదండనలతో పాటు సాగించుచున్నారు. ఈ అల్లరి చేయువారికి యుద్ధసామాగ్రి యున్నదని బ్రిటిషు మిత్రమండలి వారినుండి వచ్చి చేరుచున్నదట. ఈ సామగ్రులతో యుగోస్లావు దేశభక్తులు చాలా తీవ్రముగా పోరాడుచు

౧౫ పేజీ చూడుడు

వార్తలపరిశీలన

సింధుప్రభుత్వంవారి ఉత్తరువు

కరాచీ సెప్టెంబరు౧౬

సింధురాష్ట్రంలో వార్తాపత్రికలలో కాంగ్రెసు ఉద్యమమునకు సంబంధించిన వార్తలను ప్రకటించుటనుగురించి సింధురాష్ట్రప్రభుత్వంవారిట్లు ఒక ఉత్తరువుచేసిరి. "ఇట్టివంటివార్తలను పరిశీలించుటకు ఒక అధికారిని నియమించినాము-అతడు నిర్ణయించిన స్థలములోను కాలములోను ఈ వార్తలనుముందుగా అతనికి పంపవలెను. బొంబాయిలో అగస్టునెల ౯వతారీఖున జరిగిన భారతకాంగ్రెసు సంఘసభలో సత్యాగ్రహతీర్మానము మాపాదించబడెను. ఇప్పటివరకు దేశమందంతటను అల్లరులుజరుగుచున్నవి వీటినిజరుపుటకు కాంగ్రెసు సంఘంవారు అనుమతినిచ్చిరా లేదా అను విషయమునుకనిపెట్టవలసినది: ఈ అల్లరులను వీటిని అణచివేయుటలో దొరతనమువారు జరుపుచున్న చర్యలనుగు సంబంధించిన వార్తలన్నిటిని ఈవుద్యోగికి ముందుగాపంపవలెను. అతడు అనుమతించినగాని వీటిని వార్తాపత్రికలలో ప్రకటించకూడదు, అ.ప్రె

టప్పాఖానాదహనము

బర్ద్వాను, సెప్టెంబరు౧౫

ఒక పెద్దగుంపు సెప్టెంబరు ౧౩వతేది సాయంకాలము కొల్నావద్ద టాగ్ బంగళాలో టప్పాఖానాకునిప్పంటించి, అక్కడి కొట్టులలోని కాగితములను వస్తువులను నాశనముచేసెను.

(యు.ప్రె]

బాలికలకుగాంధిటోపీలు

కరాచి, సెప్టెంబరు ౧౬

ఒకవారంనుండి ముఖ్యరులో ఉన్నతపాఠశాలలలో చదువుబాలికలు గాంధిటోపీలనుధరించుటకై కాంగ్రెసు బాడ్జీలను ధరించుచున్నట్లువార్తవచ్చినది.

కరాచిపోలీసులు నేటిసాయంకాలము ఈ రేగింపుచేయుచుయత్నించిన ౨౦ బాలికలనుపట్టుకొనిరి, తర్వాత అందరిని వదలివేసిరి.

[అ.ప్రె)

ఇండూరుమహారాజుగారి అమెరికా ప్రయాణము

ఇండూరుమహారాజుగారు ఆరోగ్యము కొఱకై త్వరలో అమెరికాకుపోవనిశ్చయించినారు.

భారతదేశస్థితినిగురించి అమెరికనుయొక్క అభిప్రాయము

లండను, సెప్టెంబరు౧౫

భారతదేశవిషయములను గురించినది ముఖ్యముగా అమెరికాసంయుక్తరాజ్యంలో సెన్సర్ షిప్ కు ట్రేసందు కరేమండ్ క్లాపర్ అనుప్రసిద్ధుడైనఅమెరికనుడుచేసిన అన్వేషణను ప్రకటించిన పత్రికడెయిలీ హెరాల్డు ఒకటిగా కనిపించుచున్నది

అమెరికావారి అభిప్రాయమును గురించి డెయిలీఎక్స్ప్రెస్ విలేఖరిఇట్లు తెల్పుచున్నారు. ఈ వివిషయములో సామాన్యంగా ప్రతిఅమెరికనుకు గొప్పగౌరవముకలదు. వర్తలలో చియాన్ గై షేక్ గారిపేరుకనపడినచో అతడుచాలప్రశంసించును. భారతదేశముఅతనిని సహజముగా ఆకర్షించుచుండును, భారతదేశసమస్యనుగురించివిమీ తెలియకున్నను అతడు భారతీయులనుపోరాడగోరుట ఎందుకట్లనగా జపాను భారతదేశమును జయించినచో ఆ ఓటమి రేయుటకును కానిఅతడు భారతీయులతమ స్వాతంత్ర్యప్రయత్నములో కూడగెలువవలెననికోరును-

[హిందూ)

నేషనల్ హెరాల్డు సంపాదకునికి జెయిలు

లక్నో, సెప్టెంబరు౧౫

"నేషనల్ హెరాల్డు" పత్రిక సంపాదకుడగు కె-రామారావుగారికి రెడిగారికి అవమానము కలిగించినఅభియోగములో సెషన్సుకోర్టువారు ౬నెలలవిడిశిక్షయైన శిక్షను రూ౫౦౦ల జుర్మానాను విధించియుండిరిగదా. దానిపై చీఫ్ కోర్టులో మురాఫా చేయగా అది నిరాకరించబడెను. శ్రీరామారావుగారు తనముచ్చెలికాను లక్నో జిల్లాకోర్టులోనే హాజరైరి- రామారావుగారిని లక్నో జిల్లాజెయిలుకు తీసికొనిపోయిరి. బాలమం జర్నలిస్టులు అనుమానమున వచ్చిచూచి రూ౫౦౦ జుర్మానాచెల్లించివేయబడినట్లు తెలియుచున్నది. (అ-ప్రె)

జిల్లాలు

విధవలయొక్క సంఖ్య

హిందూసంఘములో ఇప్పటికి లక్షలకొలది బాలవితంతువులున్నారు. వీరిఅవస్థయేమనగా ఎవరిపరివారములోనైతే ఇలాంటి బాలవితంతువున్నదో! దీనిఅవస్థవము కేవలము వారికే తెలియగలదు.

ఒకజనాభాపుస్తకమ ప్రాంతములోనే తొమ్మిదిలక్షలవితంతువులున్నారు. వీరిలో ౧సంవత్సరము మొదలు ౧౦సంవత్సరములవయస్సుగలవారు [౩౫౪౩౧]౧౧నుండి౧౫వరకు [౫౦౯౩]౧౫నుండి౨౦వరకు ౧౦౬౪౦ ౨౧నుండి ౩౦ వరకు ౫౪౯౭౮ ౩౧నుండి౪౦వరకు ౧,౭౪,౫౦౯గలదు. మొత్తముతొమ్మిదిలక్షలు ౧నుండి ౧౦ సంవత్సరములగలవితంతువులసంఖ్య ౩౫౪౩౧మరియు ౧౧నుండి౧౫ సంవత్సరములగలవారిసంఖ్య ౫౦౯౩ గలదు. ఇంతచిన్నప్రాయమున ముక్కుపచ్చలారని ఈబాలవితంతువులు ఏమికావలెనో తెలియదు, బ్రాహ్మణ వైశ్యజాతులలో ఈప్రాంతమున ఇంతచిన్నవయస్సున వివాహములు కాకుండవచ్చును. నిమ్నజాతులను శూద్రులలో ఇలాంటి వితంతువులసంఖ్యఅధికమైయుండుట సంభవము.

[ఆర్యభాను]

వర్షము లేదు

(ఉ-వి-) పత్తేపురము హుజూరునగరతా॥
నల్లగొండ జిల్లా ౭-౧౨-౫౧ ఫ.

ఆశ్లేషకార్తెనుంచి వర్షములులేక పైర్లు మలమలమాడుచున్నవి. చెరువు కుంటలలో నీరులేదు— బావులనుంచి తడిపినట్లు పుబ్బకార్తెలో పెట్టినారు— కాని బావులలో నీరుదొరకక ఎండిపోవుచున్నవి— పశువులకు అడవిలో నీరు మేత లభించుటలేదు— తోటలు తోలితోలి వానాకారములైనవి— తిరిగి కేసంగికి తొందములు: సమృద్ధి.

ఇచ్చట [illegible] అబూహాషీమారు పహాణీ మాయకు చేసుకొనిరి ౪-౫ సంవత్సరములుగా వచ్చినది— కాని [illegible]లేదు.

ఇచ్చటిమూసానది ౪-౫ మైళ్ళ దూరములో నున్నది. అనకట్టలుకట్టితే మాకు సులభముగా కాల్వలురాగలవు— హుజూరునగర తాలూకాలో ౪౦-౫౦ గ్రామములకు చాలాసౌకర్యములు కలుగును— ప్రతిసంవత్సరము ప్రతిగ్రామమునుంచి బెజవాడ కృష్ణాకాల్వలపైకు మదరాసు రాజ్యమునుంచి, వేసవిలో కూలిప్రజలు జీవనోపాధులు జరుపుకొనగలందులకు వెళ్ళుచున్నారు— యేమికారణముగా వచ్చును? మనకనీటికాల్వల సదుపాయములున్నచో ఇచ్చటిప్రజలు యితర దేశములకు వెళ్లుదురా?

విజ్ఞానాంధ్రభాషా నిలయము

[ఉ-వి] భువనగిరి

౧౯౪౨-౯-౧౩౫౧ తేదీన శ్రీకృష్ణజన్మదినోత్సవమునుపురస్కరించి ఈ నిలయమున సాయంత్రము శ్రీయుత కే. వర్సయ్యగారిఅధ్యక్షతక్రింద సభజరిగెను— అధ్యక్షులు భగవద్గీతయొక్క మహిమనువివరముగా తెలియపరచిరి, తదనంతరము విద్యార్థుల ఉపన్యాసములు మృదుమధుర గానములతో జరిగెను— శ్రీమాన్ డాక్టర్ క్షేమరాజయ్యగారి ప్రోత్సాహమువలన ఈ గ్రంథాలయములో మహాపురుషస్మారకసభలు జరుగుచున్నవి. వీరు [illegible] విజ్ఞానాభివృద్ధికై మూడునూరులు [illegible] గ్రంథములు ఉచితముగా ఇచ్చినారు

సూర్యాపేట ఆంధ్రజనసంఘము

సూర్యాపేట, ౧౪-౧౨-౧౩౫౧ ఫ.

ఈదినము ఉదయము (౧౦)గంటలకు సూర్యాపేట తాలూకా ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహకవర్గము, శ్రీయుత వి. వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతన స్థానిక గ్రంథాలయములో సమావేశమయ్యి యీక్రింది తీర్మానములు నిర్ణయించిరి (౧)ఇటీవల ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడిన [illegible] కంట్రోలు, ముఖ్యముగా యీతాలూకాలో ప్రధానమైనపంటయగు [illegible] చేయబడినని బంధనలన్నియు [illegible] ఈ నిర్బంధమును తొలగించుటకై ప్రభుత్వమువారిని కోరనైనది—(౨)సూర్యాపేట స్థానికములో ఫ్యాక్టరీ (జాపాన్, జర్మనీ) [illegible] ప్రభుత్వముతో అనుమతి [illegible] (౩)తాలూకాసంఘము [illegible] గ్రామములకు [illegible] ముఖ్యప్రోగుచేయవలయును—

సూర్యాపేట గ్రంథాలయము

ఈరోజు గ్రంథాలయ కార్యనిర్వాహకవర్గము, గ్రంథాలయమందిరమున సమావేశమయ్యె. [illegible] సంవత్సర [illegible] జరుపవలయునని [illegible] కార్యనిర్వాహకవర్గము [illegible] గ్రంథాలయమునకు [illegible] స్వీకరింపవలయునని తీర్మానించిరి—

వికారాబాదు

(స్వ-వి-) ౧౫ ౧౨-౧౩౫౧ ఫ.

ఈగ్రామం వాయువులారోగ్యమునకు [illegible] చలికాలములో చాలా జనులు హైదరాబాదునుండి [illegible] యిక్కడికివచ్చి నివసించుచుందురు.

ఇక్కడ అగస్టునెలలో క్రైస్తవ మిషనరీవారి సమ్మర్ స్కూల్ జరుపబడెను—వీరి ప్రచారకులు ఉపాధ్యాయులు యితరగ్రామములనుండి వచ్చి కార్యక్రమములు తెలుపుచు తెలుసుకొనుచుండిరి— ఆ కాలములోవీరు హైదరాబాదువద్ద [illegible] మాణిక్యరావు గారువచ్చి [illegible] బోధించిరి— ఇక్కడ రా॥ రావుసాహెబు ముస్త్యాల రామన్నగారిచే కట్టబడిన ఒకగొప్ప ధర్మశాలగలదు— దీనినుండి యాత్రికులకు చాలఅనుకూలముండెకాని [illegible] ముఖ్యంగా స్త్రీలకు చాలాకష్టమున్నది.

ఇక్కడ వైద్యశాలయందు హిందువులకో [illegible] బాగుగాలేవు.

పట్టీ ఆంధ్రమహాసభ

(ఉ-) సేలకొండపల్లి, ౧౪-౧౨-౫౧ ఫ.

ఆంధ్రమహాసభ పాటిసపట్టి కమిటీ కార్యనిర్వాహక సమావేశము ౧౩-౧౨-౫౧ తేది సేలకొండపల్లిలో శ్రీయుత మద్ది వెంకట రత్నయ్యగారి అధ్యక్షతన సమావేశమై స్థానికావసరములననుసరించి తీర్మానములు చేయుచు ఒక తీర్మానము ద్వారా [illegible] శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతన "పట్టీఆంధ్రమహాసభ" మరియు [illegible] నల్గొండ ఆంధ్రమహాసభ కార్యదర్శులగు శ్రీయుత సర్వదేవభట్ల రామనాథం బి-ఏ-గారి అధ్యక్షతలో "గ్రామోద్ధారమహాసభ"ను సేలకొండపల్లియందు జరుపగలందులకై నిశ్చయింపబడి అనుమతి దరఖాస్తులు పంపుటమైనది

యాపర్ల గణేశోత్సవము

[ఉ.వి.]

యాపర్ల [కళపరి సంస్థానము] ౮-౧౨-౧౩౫౧ ఫ

స్థానికవర్తకప్రముఖులగు రేగూరు సుబ్బన్నశెట్టి, కూదిరెడ్డిరాంరెడ్డి, మరియు టి-జి-శంకరయ్యగార్ల మొదలగువారి స్థానికయువకుల ప్రోత్సాహముతో గణేశస్థాపనపూజాదికముల జరుపబడినవి— నాటిసాయంత్రము ఒకసభసమావేశమయ్యెను— సభకు శ్రీయుతపి-వి-రాఘవయ్య హెడ్ మాష్టర్ గారు అధ్యక్షతవహించిరి— సభకు ౫౦౦ మందికిపైగావచ్చియుండిరి— [illegible] విద్యార్థులైన పలువురు ప్రముఖులు భక్తిజ్ఞానవైరాగ్య అంశములపైయుపన్యసించిరి— [illegible] నాటిసాయంత్రం ౪గంటల నుండి గణేశునిఊరేగింపు మిగులవైభవముతో మేళతాళవాయిద్యములతో [illegible] కృష్ణానదివొద్దకు వచ్చువరకు స్థానికప్రజలు పరిసరగ్రామములనుండి సహితము అనేకులు తండోపతండములుగ వచ్చిచేరిరి— తర్వాతనదిలో [illegible] గణేశుని క్రీడలుసహితము ప్రేక్షకజనముతో చూపరులకింపుగ జరుపబడి స్వస్థానము చేరునప్పటికి రాత్రి [illegible] గంటలయ్యెను—


మధిర తాలూకా ఆంధ్రజనసంఘము


[ఉ-వి] మధిర ౧౯-౯-౪౨

మధిరతాలూకాంధ్రజనసంఘ కార్యసమితి నేడుసమావేశమైనది.

ఈక్రిందితీర్మానములు ఆమోదించబడినవి:-

అధ్యక్షులు కొండపల్లిశేషగిరిరావుగారు తమపదవికి రాజీనామాఇచ్చియుండిరి వారిరాజీనామా విధిలేకవిచారముగా అంగీకరించబడి మరి [illegible] నారాయణస్వామిగారిని అధ్యక్షులుగా ఏకగ్రీవముగా యెన్నుకొనడమైనది.





గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర భాద్రపద శు॥ ౧౪ గురువారము

మనరాష్ట్రపత్రికలు

హైదరాబాదురాష్ట్ర ప్రభుత్వము వారి ౧౩౪౯ ఫసలీ నివేదిక ప్రకారము మనరాష్ట్రములో అంతటను దిన, వార, మాస, త్రైమాసికాది వివిధభాషాపత్రికలన్నీ కలిసి మొత్తముపై ౫౯ మాత్రమే యున్నవి. అందు ౭ దినపత్రికలున్నవి. ౬ అర్ధవారపత్రికలున్నవి. ఏడుదినపత్రికల వివరాలు నివేదికలో తెలుపలేదు. అవి యిట్లున్నవి. ఈ ఏడింటిలో ఒకటి ఇంగ్లీషు దినపత్రిక తక్కినవని అన్నీ ఉర్దూపత్రికలు. అంటేముల్కీ భాషలలో ఒక్కదినపత్రికకూడా లేదు. అలోపాన్ని తీర్చేదానికి శ్రీ మాడపాటి హనుమంతరావుగారు తెలంగానా దినపత్రికకై సెలవుపొంది ఇంచుమించు ఒకసంవత్సరమైంది. కాని యీయుద్ధం ముగిసేవరకు వారికిదాన్ని ప్రారంభించే ఉత్సాహం కానవచ్చుటలేదు. వారిపత్రికకు మిగ్గకైవుసిద్ధముగా నేఉన్నవి. కానిఎన్నడును చినవట్టి కాగిదంకరువులో తెలంగానాకు బాలారిష్టవుతెగులెక్కడ తగులుతుందో అనిభయపడుచున్నట్లున్నది మన మాడపాటివారు. మరి వారపత్రికలగతి చూడండి. తెనుగులో ఒకేఒక అర్ధవారపత్రిక. మరి సికింద్రాబాదులోని తెనుగు వారపత్రిక యీనిజాంరాష్ట్ర గణనలో రాలేదేమో. మరాటీకి ఒకే వారపత్రిక. కన్నడమునకు రాయచూరులో ఒకే వారపత్రిక. తక్కినవి ఉర్దూపత్రికలు. తిరువాన్కూరుసంస్థానములోని పత్రికలతో పోల్చిచూచుకొంటే మనరాష్ట్రపత్రికలు వాటికంటె సంఖ్యలోను ప్రచారములోను చాలా తక్కువగా ఉన్నవని తెలియగలదు.

మనకుండే ఈ ౫౯ పత్రికలైనా సరిగా నడుచుచున్నవాఅంటే తృప్తికరంగా ఎవరున్నూ ప్రత్యుత్తరమియ్యజాలరు. ఈ౫౯లో పట్టుమని పదిపత్రికలో సరిగా నడుచుచున్నవి- తక్కినగిం వరకుండే పత్రికలు వక్రమంగా నడుచుటలేదు. ఇట్టిపత్రికలకు స్వాతంత్ర్యంచాలా తక్కువ. ప్రభుత్వం వారు పత్రికలనుతప్పు పట్టుట కధికారం కలిగియున్నారు. అది న్యాయమైనదే. లేకపో తేపత్రికలుకొన్ని సమయాలలో సంఘాని కపకారంచేయగలవు- కాని పత్రికలను శిక్షించుటకు ముందు పత్రికలకు న్యాయస్థానములో తమ నిర్దోషత్వమును నిరూపించుకొనుటకు అవకాశముండవలెను. అది మనకు లేదు. అందుచేత ఏక్షణంలో ఏంగ్రహచారం తమమీద విరుగబడుతుందోఅని ఒక కన్ను ప్రభుత్వప్రకటన శాఖవారిపై పెట్టుకొని భయభక్తులతో పత్రికలను నడుపవలసివస్తుంది. పత్రికలను గురించిన ఒకశాసనంకూడా మన ప్రభుత్వంవారు చేయనున్నారని తెలుస్తున్నది. దాన్ని శాసనంగా చేసేదానికిముందు పత్రికల సంపాదకులనుకూడా పిలిచి వారిఅభిప్రాయంకనుగొంటే చాలాఉదారంగా ఉంటుందని మనవిచేసుకొనుచున్నాము. మన ప్రభుత్వంవారికి ఔదార్యముందని మాకు విశ్వాసంకూడా ఉన్నది.

మనరాష్ట్రంలోని చాలాపత్రికలకు ప్రభుత్వంవారు ఉదారంగా సహాయం చేసినారు. ఇతర ఎక్కువగా సహాయం పొందిన సంస్థలు తక్కువగానే కనబడుచున్నవి. కన్నతల్లి చంటిపిల్లలను పోషించునట్లుగా బహుపత్రికలు ప్రభుత్వంవారి చంకలో అల్లారుముద్దుగా పెరిగినవి. అందుచేతనే కాబోలు శైశవావస్థ చాలాపత్రికలకు ఇంకా తీరనట్లుగా ఉన్నది. ప్రభుత్వంవారు తామిచ్చే పోషణను తీసివేస్తున్నామంటే చాలా పత్రికాపుత్రికా కిశోరములు కీవ్వుమని అంటూఉన్నవి.

బహుకాలమువరకు పత్రికలవారు మంచివ్యాపారం ప్రభుత్వంవారితోనే సాగించినారు. సాధారణ చందాదారుల కింతచందా, వారికంటే హెచ్చుచందా రాజులకునవాబులకు, వారికంటే హెచ్చు చందాప్రభుత్వానికి, అని నిర్ణయించుకొని అప్రకారంగానేపై కంతీసుకొంటూ వచ్చినారు. ప్రభుత్వంవారుకచ్చేరీలకనీ, పాఠశాలలకనీ కొన్నిపత్రికలను పసందు చేసివాటిని కొంటూవుండేవారు-క్రమేణ ప్రత్యేక చందాను మేమియ్యమన్నారు ప్రభుత్వంవారు. మరియు ఇప్పుడు పత్రికలను కొనేదిలేదన్నారు. అందువల్ల ఈ లాభాలుపొందుచుండిన పత్రికలకు దుఃఖముకలిగింది. వారు వాపోయినారు. ఆక్షేపణలుచేసినారు. అసమ్మతిని తెలిపినారు.

అయినను ఇంకా వారికి ఇతరవిధములగు పోషణలు లేకపోలేదు. ప్రభుత్వ ప్రకటనలు కచ్చేరీల నోటీసులు న్యాయస్థానాల ప్రకటనలు ఉర్దూదినపత్రికలకు పుష్టిగాలభించుచున్నవి. కోర్టుప్రకటనలు పంపు కోర్టులకు చాలాదినపత్రికలు ఉచితంగా పంపబడుచున్నవనికూడా విన్నాము. అది పత్రికల ఔదార్యమే కావచ్చును. లేదా అదొక వ్యాపారపద్ధతి కావచ్చును. దానిపై మాకాక్షేపణము లేదు. ఇంకొకటి యేమనగా ప్రభుత్వము వారు ఏటేట ఇంచుమించు 30000 రూపాయిలు ఏ. పీ. వార్తలకు మరియు ఓ. పీ. వార్తలకు రాయిటర్ వార్తలకు ఇచ్చుకొని ఉర్దూదినపత్రికలకన్నింటికిని ఉచితంగా వార్తలను సప్లై చేయించి పుణ్యము కట్టుకొనుచున్నారు. దీనిని గమనించియే ౧౩ సెప్టెంబరు నాటి దక్కన్ క్రానికల్ సంపాదకీయములో ఒకమాట యిట్లువ్రాసినారు.

> "ప్రపంచములో బహుశా మరెచ్చటను హైదరాబాదులో పత్రికలకు పోషణము సహాయం ప్రభుత్వంవారు చేసినట్లుగా చేయబడలేదు"
>
> "పత్రికలు తమఆస్తిపైననే ఆధారపడవలెను. చెంబాలతో ఉగ్గుపాలుపోసే పద్ధతి శైశవావస్థలో బాగుంటుందేమో కాని అదిపత్రికల స్వాతంత్ర్యానికి సేవాసక్తికి భంగం కలిగించును"

ఒకరిని ఉదాహరించేదెందుకు! ప్రభుత్వమువారే యిటీవల ఇట్లన్నారు. "మేము స్థానికపత్రికలకు సహాయంచేసినాము. అప్రకారం చేయకుంటే చాలా పత్రికలు సజీవంగా ఉండియుండవు"

ఇదే మాటలు ఇంచుమించు ఇవే పదాలతో మేము నుమారు ౧౦ ఏండ్లక్రిందట మా పత్రికలోవ్రాసి ప్రాయశ్చిత్తము పెట్టుకున్నాము. అప్పట్లో మాకు ప్రభుత్వమువారు ఏ. పీ. మున్నగు వార్తలను ఉచితంగాఅందించుచుండిరి. మావిమర్శానంతరం మాకీ వార్తల సహాయం కాబట్టదేమోకే! అని వాటిని ఆపివేసిరి- మేమున్నూ వారి న్యాయబుద్ధికి హర్షించితిమి. మావలెనే అన్నిపత్రికలకున్నూ ప్రాయశ్చిత్తం చేయండి మహాప్రభో! అని మాత్రమే ఒక చిన్నకోరిక కోరియుంటిమి- ఆచిన్నపమింకను ఫలించలేదు- తా చెడ్డకోతి వనమెల్ల చెడిచింది అని తెనుగులో ఒకసామెత ఉంది- నీవుచెడి మమ్ములనుగూడా చెడజూచుచున్నావా అని మా సోదరీపత్రికలు మాపై ఎగబడితే మాకాశ్చర్యంలేదు- విచారంకూడా లేదు- మేముఆనాడుఅన్నట్టుగా ఈనాడు అంటాము-

> "పత్రికలు స్వయంపోషకములుగా నడవలెను. వాటికి చంటిపిల్లపోషణకూడదు"

ఈ మాటను ముందుకు కూడా అంటూ ఉండగలము.-

పౌనులుకాదు—ప్రాంకులు!

"ఇటీవలి మీసంపాదకీయములో మన ప్రభుత్వంవారు టర్కీకి ౧౩ లక్షల పౌనులిచ్చినారని వ్రాసినారు- అదిపౌనులుకాదు-వారిచ్చినది ౧౩ లక్షల ఫ్రాంకులే- ఫ్రాంకు ఒకకొటేటికి ౯ పెన్నీ అమారకం అనగాఇంచుమించు ౨౦ లక్షలహాలీరూపాయిలగును- ఈముద్రణ మీ ౧౩౪౯ ఫసలీ పత్రికలో ప్రకటితమైనది- ప్రభుత్వ నివేదికలో అచ్చుపొరపాటైనది"

—ఒక పాఠకుడు

[మాపాఠకుని జ్ఞాపకశక్తికి, ఓపికకు సంతసించినాము. సవరణను సంతోషముతో ప్రకటించుచున్నాము గో.ప.]

---

౧౦ సెప్టెంబరునాడు సికింద్రాబాదు పాట్ బజారులో ఆర్యసమాజంవారి హవనసంధ్య భజన జరిగెను-పండితనరేంద్రజీగారు శ్రీకృష్ణునిజీవితవిశేషములనుగురించి ఉపన్యసించిరి- మురళీ నృత్యం ఈరెంటిలో శ్రీకృష్ణునిసందేశమున్నదని వివరించిరి.

... ...

సికింద్రాబాదులో ఎల్లయ్య,అంజయ్యగారలు ఆక్షేపణీయమైన రాజకీయప్రకటనలను వీధులలో అంటించినందున వారికి చెరిమూడురూపాయిలు జుర్మానా విధించబడెను-

... ...

అక్టోబరు ౧నుండి కలెడీలలో సుల్తాన్ బజారులో గాంధీగారి జన్మదినోత్సవసందర్భములో చర్ఖాజయంతిజరుగును-ఏసుబడిచేయుట- వడుకుట తెలిసినవారు ఈ పోటీలో పాల్గొనవచ్చును-

... ...

కొత్తగూడెంబర్గనూను స్థలముచుట్టూ ౫ మైళ్ళవరకు సాధారణప్రజలకు నిషిద్ధస్థలముగా నిర్ణయింపబడినది- (ఏ-పి)

ఇకముందు పరిశ్రమాలయాలలో హర్తాలు మున్నగునవన్నియు శాసనవిరుద్ధములుగా నిర్ణయింపబడనున్నవని ఏ పీ-వార్త.

... ...

హైదరాబాదురాష్ట్రములో ఎచ్చటనైనాసరే జనులు అక్రమసంఘములుగా ఏర్పడేపక్షములో భూకాభాధికారులను న్యాయస్థానాధికారులను అట్టిఅక్రమసంఘాలనుచెదరగొట్టి అణచివేయగలరని ప్రభుత్వమువారు శాసించినారు- [ఏ-పి]

హై-రాష్ట్రములో నూలుబట్టల ధానలలో బట్టతూకంలో అయిదవభాగంకంటే యెక్కువ గంజిఉండకూడదని శాసించినారు-అట్టివి నిషిద్ధముచేయగూడదు-అమ్మకూడదు. (ఏ-పి]

... ...

అంజుమనేతరక్కీ ఉర్దూఅనుసంస్థకు హైదరాబాదుప్రభుత్వమువారు ఏటేట౨౪౦౦రూ॥ ఇస్తున్నారు- ఈసంఘము ఔరంగాబాదునుండి ఢిల్లీకి పోయినది- ఈమూడేండ్లలోవారు ౪౦ పుస్తకాలు వరకుముద్రించినారు-కాని అవి మంచివికావు- ఇంతగొప్పద్రవ్యసహాయంపొంది యింతచిన్నపని చేయుటవిచారకరం-వీరికిచ్చినసైకం లెక్కలు తనిఖీయింతవరకుకాలేదు- అనిశానావిధాలుగా బసర్ కీట్ అనువారు ౨౧ సెప్టెంబరునాటి రఖ్బ పత్రికలో ఆక్షేపించి వ్రాసినారు-

... ...

హైదరాబాదులో టైఫాయిడ్ విరివిగా ఉన్నది-జనులు త్రాగేనీటిని బాగాకాచి చల్లార్చి త్రాగవలెను-భోజనపదార్థాలపై ఈగలనువాలనీయరాదు-వీనిమూలకపోగూడదు-అట్టివారలందే వారికద్దకుపోవుటలో జాగ్రత్తగా ఉండవలెను-

... ..

ఈక్రిందివారిని హైదరాబాదు కాపరపథకు సభ్యులనుగా ప్రభుత్వంవారు నామకరణంచేసినారు-నవాబ్ జాహాజంగు, బియాబానుల్లా మ-యూసుఫ్ సభ్యుడు ఫజలుల్లాగారలు-

... ...

గంగాధరలేఖపాండే నైజాం రథలోని విద్యా ముఖ్యార్థనేశ్యాపాధ్యాయులు, (హిందూస్థాను) ఖాళ్కాలువద్దవసతియుంచేయుంచుటకై ఒకసభ చేసెను-కానివానికి ప్రభుత్వంసెల విచ్చుకుతీసుకొనలేదని అతన్ని పోలీసువారు చాలాన్ చేసి కోర్టులో నిలదీసినారు-

దేశంలో అల్లరులు

బాలుర పోషకులకు స్పెషల్ కానిస్టేబిల్లపని

యం. ఎస్. యం. రైల్వేస్టేషనుల దహనములు

హుబ్లీ, సెప్టెంబరు ౧౪

సెప్టెంబరు ౧౫వతేదీరాత్రిలాఠీలు, గొడ్డళ్ళతో సాయుధులైన ౫౦౦లకు౭౦ మందిగల గుంపులు యం-యస్-యం-రైల్వేలో నాలుగుస్టేషనులపై దాడిసలిపి వాటిని తగులబెట్టెను-హుబ్లీ-గదగ్ మార్గంలోగల హొంబ్బాళు-సుగల్ స్టేషనుహాలాబ్రీధార్వారులమధ్య అమర్గోలుస్టేషను హుబ్లీ హరిహరస్టేషనులమధ్య బయాడిగిస్టేషను వీటిని గుంపులుయధేచ్ఛగా నష్టపరచెను-హొన్నూరు స్టేషనుమీద దాడిజేసలిన గుంపువుపిస్తోలు పెట్టుకొని యుండె నొకడున్నట్లు తెలియును గానుండెనని యువారితో కొందరువద్ద స్త్రములతో తమను ఛుయలను కప్పియుండిరనియు తెలుపబడుచున్నది.

అన్నిస్థలములలోను యీదాడులు నడిరాత్రి నుండి తెల్లవారుసమయం గా జరిగెను-ఒకస్టేషనులో అసిస్టెంటు స్టేషనుమాస్టరుకొందరు పోర్టరులు గాయాలుకలిగెను. గు పులు స్టేషనులకునిప్పుపెట్టెను-స్టేషనుభవనాలలో కొన్నిభాగాలు పూర్తిగా కాలిపోయెను-ఈదౌర్జన్యచర్యలు జరుగుచుండిన కారణమున సెప్టెంబరు౧౫వతేదీ ఉదయమునహుబ్లీస్టేషనుచేరవలసినబండ్లు అయిదారు గంటలుఆలస్యముగా చేరెను-ధారువాడజిల్లా మేజిస్ట్రేటు, జిల్లాపోలీసు సూపరింటెండెంటుఒకస్పెషలు రైలులో కల్లోలముజరిగిన ప్రాంతాలకు వెళ్ళి మాదిరి అధికారులువిషయమై విచారణచేయుచున్నారు-అస్టేషనులలో ప్రత్యేకపోలీసు కాపలాయుంచబడినది.

అ-ప్రె-

ఆర్. యస్. పండిత్ గారిఅరెస్టు

అలహాబాదు, సెప్టెంబరు౧౮

నేటిదినం ఉదయం పోలీసువారు ఆనందభవనమునకువచ్చిర ఆర్-యస్-పండిత్ గారిని అరెస్టుచేసి నైని సెంట్రలుజేయిలుకు తీసికొనిపోయిరి-

(అ-ప్రె)

బెంగాలులో జరిమానాలు

కలకత్తా సెప్టెంబరు౧౫

బర్ద్వాన్ జిల్లాలో కుల్నా మునిసిపాలిటీ ప్రాంతములపై రూ౩వేలు మిడ్నాపూ జిల్లాలో గం దారియా గ్రామవాసులపై రూ-౫వేలు,ముర్షిదాబాదుజిల్లాలో బెల్డాంగు గ్రామవాసులపై రూ.౫ వేలు బెంగాలుప్రభుత్వము ఉమ్మడి జుర్మానాలు విధించినది-కుల్నా మునిసిపాలిటీలో మునసబుకోర్టు రైల్వేస్టేషను,పోస్టాఫీసు మున్నగు ప్రభుత్వము ఆస్తుల విశేషనష్టము కలుగజేయబడెను-తక్కినరెండుచోట్లలో రైల్వే స్టేషనులు నష్టపరుపబడెను. (అ-ప్రె)

టాల్గోలాలో ౧౫ అరెస్టులు

డక్కా సెప్టెంబరు౧౮

పోలీసులుకొకబహిరంగసభను నిన్నటాల్గోలాలో చెదరగొట్టి ౧౫మందిని అరెస్టుచేసిరి-

ప్రముఖకాంగ్రెసువాదులు దాక్టరు ఇంద్రబీబు గుప్తా, శ్రీమతిలీల ఠిగేను గార్లుకూడా అరెస్టు గావింపబడిరి-మరొకచోట బహిరంగసభ జరిపినందుకు మరినలుగురు, ఊరేగింపు జరిపినందుకు ౧౧ గురిని అరెస్టు చేయబడిరి- (అ ప్రె.)

ముస్లిముల అరెస్టులు

సియాల్కోట్, సెప్టెంబరు౧౮

సియాల్కోటు జైలు కోర్టుకు సు పికెటింగుచేసినందుకు యిద్దరుకమీషు ముస్లిములుగా లీగువారు అరెస్టుచేయబడిరి-

ఉత్తరసియాల్కోటులో కోర్టుకడను నేడు కాంగ్రెసువద్యులు హాజరుకాలేదు.

సాముదాయికాపరాధములు

అల్లహాబాదు సెప్టెంబరు౧౮

గోరఖ్పూర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలమీద రూ౧౦వేలు,సుల్తాన్పూర్ లో కొన్నిప్రాంతాలమీద రూ౧౦ వేలు. సాముదాయికాపరాధములు విధింపబడెను, (అ-ప్రె-)

బంధితునివిడుదలకై గుంపుచర్య

మదరాసు సెప్టెంబరు౧౫

తిరుచినాపల్లిజిల్లాలో ముసిరిలోయాకొలో కోటుసారెంటులో ఒక గుంపు ఒకపోలీసుపార్టీపైబడి వారఅరెస్టుచేసిన ఒకనిని విడిపించెను- ఉత్తరఆర్కాటుజిల్లాలో రెండుకడవలకు వారివిడిదగ్గరులను ఒకబోటహౌసుకు తగుల బెట్టబడినది హోస్పేటలోఒక హైస్కూలుకు నిప్పు బెట్టబడెను కడపజిల్లాలో ఒకటపాల్పరన్నరును కొట్టిటపాలుబాటలగుకొని తగులబెట్టిరి-

(అ-ప్రె]

కరాచీసంపాదకునికి శిక్ష

కరాచీ, సెప్టెంబరు ౧౫

హిందుఆసుకాంగ్రెసుదినపత్రిక [యిప్పుడు ప్రచురణలోలేదు] దాన్కక్క-సంపాదకుడుగాపనిచేయుచున్న తీర్థదధానిగారికి నేడుకయను ఒకసంవత్సరకారాగారశిక్షవిధించబడినది-

ఆక్షేపణీయములైన పత్రాలు

కాశీ, సెప్టెంబరు౧౫

కాశీలో ఆక్షేపణీయములైనపత్రాలునుదగ్గరనుంచుకొనినందుకై అరెస్టుచేయబడినఒకయువకునికిమూడేండ్ల కఠినకారాగార వాసశిక్ష, రూ ౧౦౦లజుర్మానా జుర్మానాకుప్రత్యామ్నాయముగా కొంతకఠినకారాగారవాస శిక్షవిధించబడినవి-

మరియిదుగురు యువకులపైఇట్టిశేరములకే మరి రెండుఅభియోగములు పెట్టబడియున్నవి.

(యు- ప్రె)

గ్రంథనిషేధము

లాహోరు, సెప్టెంబరు౧౫

"ఫ్రీ ఇండియా,ఆపేగ్రంథము గాంధిమహాత్ముని చేరచించబడినది- అదిఇంగ్లీషులో నున్నది-యూసఫ్ మెహరలీ గారిచే ఎడిట్ చేయబడినది-బొంబాయిలో అసోసియేటెడ్ అడ్వర్టైజర్సుఅండ్ ప్రింటర్సు అనువారిచే ముద్రితమైనది అందులో భారతరక్షణనిబంధనల క్రింద ఆక్షేపణీయములైనభాగాలున్నవనిదానినినిషేధించినారు-కాన్నిప్రతులుప్రతులు ముద్రములు శద్దుమాలుకూడదనిషేధించబడినవి- (అ-ప్రె)

పోలీసులసోదా

లాహోరు, సెప్టెంబరు౧౫

పోలీసులు నేటిసాయంకాలము సర్వెంట్సుఆఫ్ పీపుల్ సొసైటీ అనుసంస్థయొక్క ఆఫీసులనుఅభ్యుత్ రాయ్ధరయను సోదాచేసిఅదికాసవబహిష్కృత పదేశమునిప్రకటించిరి- అభ్యుత్ రాయ్ హోలుపై బ్రిటిషుదిండురూములు హరిజన్ ఉర్దూపత్రిక ఆఫీసునుపోలీసులు సీలుచేసిరి-

(అ-ప్రె)

ఇన్కంటాక్సు ఆఫీసు తగులబెట్టుట

ఆగ్రా, సెప్టెంబరు౧౫

నిన్న సాయంత్రం సుమారు౫గంటలప్రాంతమున గుంపు ఆగ్రాలోదాయప్రసన్న ఆఫీసుపైదాడిచేసి దానికిమంటపెట్టెను. ఫైరుఇంజను తరువాతవచ్చెను టలనార్పెను-విశేషనష్టంకలిగినదని యెంచబడుచున్నది.

(అ-ప్రె)

తండ్రులకు స్పెషల్ కానిస్టేబిల్లపనిపెట్టుట

కోయిల్లా, సెప్టెంబరు౧౫

ఈపట్టణములో ఆ సేనలకరిప్పరాజిల్లామేజిస్ట్రేటుగారు పంపిననోటీసులలో తమతమపిల్లలదుడుకునుపోషణక్రింద నుందురు బాలురనుగమనించుటకైవారలను స్పెషల్ కానిస్టేబిల్లనుగా ఎందుకునియోగించరాదనిఅడుగబడినది. ఆబాలుర నేటిరాజకీయంలైనఅల్లరులలో పాల్గొనుచు బళ్ళకుపోవుటమానివేసినందువల్ల వారలనుగమనించుటఅవసరముగుచున్నదని తెలుపబడినది, తమతమ పోషణలో నుండుబాలుర సరిగావర్తించునట్లు చూచుకొనుటపోషకులవిధియనిజిల్లామేజిస్ట్రేటుబాలురపోషకులకు ఉపన్యసించుచుచెప్పెను-

(అ-ప్రె

గుంపుపై తుపాకులదెబ్బలు

పాట్నా,సెప్టెంబరుగ౧౫

షాహాబాదుజిల్లాలోసెప్టెంబరుగ౧౫వతేదీనలో ఒకపోలీసు దాయ తృమునకు గుంపు అప్రాంతమును నివసించుచుండి ఒక సైనికదళముపైదాడిచేసెను. సైనికులు తుపాకులను ప్రేల్చిరి. అందువల్లచోట ౨ం తోకటిరిద్దరుమరణించి-చిరిగురు గాయపడిరి ఈసమయాచారము ఒకప్రభుత్వప్రకటనలో తెలుపబడినది,

క్రిందకొగుంపును-లాఠీలకురయగి చెదరగొట్టబడ చుట్టుచేమ్ముగ్గురుహతులైరి, ఒకరు గాయపడిరి.

కాంగ్రెసువాదుల అరెస్టు

హుబ్లీ, సెప్టెంబరు ౧౬

హుబ్లీకాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ యల్-కరాడేగారిని పోలీసులు అరెస్టుచేసిరి-ఇంతకుపూర్వం అరెస్టుఅయినంమ దీఊరేగింపులు సిసిమేరబనకై చేరిరి సెలు శిక్షవిధింపబడెను-

[అ-ప్రె]

పూనాలో పికెటింగు

పూనా సెప్టెంబరు౧౫

పరశురాంభావుకర్గూసన్ కాలేజి యొక్కయు మాడర్న్ హైస్కూలు యొక్కయు విద్యార్థులు యీదినంగూడా తరగతులకు వెళ్ళలేదు. ఈపాఠశాలలవద్ద పికెటింగుజరిగెను.

[అ-ప్రె]

మోటారుకారులవారుకకు నియమము

[illegible]

[illegible]

అభిప్రాయ వివరణ

[illegible]

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

[illegible]

Khan&sons

అధికారమును ప్రజలకీయవలెను

ఆర్థర్ మూర్ గారి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు ౧౭

ఆర్థర్ మూరుగారు ఈక్రిందివిధముగనొక ప్రకటన గావించినారు.

మిత్రమండలివారలు ఈ దేశాలన్నిటితోను భారతదేశపు అభ్యంతర విషయమునుగూర్చి వివాదముముగిసి, ఈదేశముయొక్క శక్తియంతయు భారతదేశమునకు వైరులైన సమానముగా శత్రువులైన జపానీయులపైనను జర్మనులపైనను ప్రయోగించబడవలెనని కోరుచున్నది- ఈద్వివారములో ఇంతవరకు కలిగిన దోషమును అంతమొందించి ఉత్పత్తి ఎక్కువగునట్లు చేయవచ్చును. ప్రజలు బలపరచునట్టి నిజమైన యుద్ధకాల ప్రభుత్వము నేర్పరచవచ్చును-

"ఇన్నిటికిని అవసరమైన దేమనగా, బ్రిటిషు ప్రభుత్వము ఆట్టి ప్రభుత్వము ఏర్పరచబడుచో దానికివ్వడా? ఆస్ట్రేలియా ప్రభుత్వములు అనుభవించుచున్నట్టి అధికారాలీయవలెనని చెప్పి, అట్టి ప్రభుత్వము నేర్పరచుటకు జిన్నాగారిని పిలచుటయే-వారు గాంధిగారు పండిత నెహ్రూగారును రాజగోపాలాచారిగారును వారితో సహకారము చేయగలరు. గాంధిగారినిపుడు వదలిపెట్టవచ్చును వారపుడు చిక్కుపెట్టరు. దేశము ఉత్సాహముతో యుద్ధములో పరిపూర్ణముగా సహకరించగలదు.

"బర్మానుమాచి మనము నేర్చుకొనవలసినది, ఇకతప్పు చేయతగదు తప్పు చేసి దానిని దిద్దుకొనుట యుద్ధకాలానికితగనిది- భారతీయుల విభేదములు రాజ్యాధికారమును బ్రిటనువారలకీయనిరాకరించుటకు కారణము కాదనియు. కేవలము పాకిస్థానియు బ్రిటిషు ప్రజలకు ఎవరును చెప్పరైరి, అని రాకరణకు ఇంతవరకు అనవసరకారణాలు చెప్పబడినవి. ఈవిభేదములన్నియు యుద్ధముతో అంతరించిపోయినను అదిఅట్లే యుండగలదు-

"అన్నిటినిమార్చవచ్చునుకాని గాంధిగారు చెప్పకొనవలసినదానిని చెప్పుకొని ఆదియుపుడు జాతీయ ప్రభుత్వమును ముస్లింలీగు ఏర్పాటుచేయునట్లు చేసి లీగుతో సహకారము చేయుటకు జాతీయవాదులు కోరికి గ్యారంటీలను ఇచ్చుటకు యత్నపడుచున్నారు, పోయినరాత్రి అగస్టు నెలలో ప్రచారమువల్ల ముఖ్యవిషయము బ్రిటిషువారి మెరికవారు ప్రజలనుండి గుప్తము చేయబడెను, సెప్టెంబరు నెలలోనిజము తెలిసెను బ్రిటను నాయకులు రాజ్యాధికారమును ఇపుడేయిచ్చి వేయుట తనకిష్టమేమని ప్రకటించుచో గాంధిగారు సహాయనిరాకరణోద్యమమును ఉపసంహరించగలరని వారిపక్షమున నేను చెప్పగలను-

"లీగుభిన్నపక్ష మిశ్రప్రభుత్వమును ఏర్పరచుట సాధ్యమయ్యేవిషయము గురించి జిన్నాగారు ఈపార్టీని గాని ఆపార్టీని గానిమినహాయించవలెనని నేను చెప్పను. మేము బాధ్యత వహించవలసిన చ్చుచో బాధ్యతవహించదలచువారు ప్రజలలో అన్ని తెగలవారలపమర్ధనుసహకారము నసంపూర్ణముగా పొందుటకు తమశక్తికొలది యత్నింతురు, అనిచెప్పినున్నారు

"ఈపరిస్థితులలో జిన్నాగారినిఆపని చేయుచున్నచో గెలువగలరు. కొని అట్లు ఏర్పరచబడే ప్రభుత్వానికితాము అధికారమిచ్చెదమని బ్రిటిషు ప్రభుత్వము తెలుపువరకు ఎవరును ప్రయత్నించజాలరు. ప్రయత్నించ-,,

(అ-ప్రె)

కుసుమవ్యాధి, ఋతుమతులకుకల్గుబాధలు, వంధ్యాత్వము, మిథ్యాగర్భము, మరియు యోనివ్యాధులకు చాలా ఉపయుక్తమైనది-

"సుందరీ సంజీవని"

(వినుగుమార్కు)

వెల 1 సీసా రు 1-0-0 3 సీసాలు రు 2-10-0

శుక్లనష్టము, స్వప్నస్ఖలనము, పటుత్వముతగ్గుట నరముల బలహీనత, సాధారణ బలహీనత వగైరాలకు ఉత్తమమైనది

"మకరధ్వజవటి" (బంగారుతో)

30 మాత్రల సీసా వెల 3-0-0

ఉంఝా ఫార్మసి

గాంధిరోడ్, అహమదాబాద్, బొంబాయి, 2, పూనాసిటీ మరియు ఉంఝా

బి. ప్రాణజీవన్ వ్యాస్ అండుకో, సికిందాబాద్ నిజామాబాదు, వరంగల్

అన్ని చోట్ల ఏజంట్లు ఏర్పాటుకావలెను

ఏజన్సీలు షరతులు, కేటలాగుకొరకు వ్రాయుడు.



ఖాన్ దాన్

అనేయాచిత్రరాజమును

ఇబ్రహిం (పాల్ముని) గులాం మహమ్మద్, అజ్మల్ (ఎడ్వర్డ్ క్యాపటన్) ప్రాణ్ కిషన్, దుర్గామోటా (లారెటా యంగ్) నూర్జహాన్ (గ్రెటాగార్బో) మనోరమ, (డెనాడర్బిన్) బేబి అఖ్తర్ (షిర్లీటెంపుల్) అను ప్రఖ్యాతనటులతో తయారు చేశారు

ఈచిత్రమును సూచించుట దుర్లభము.

సిపాహత్ సినిమా

హైదరాబాదు

గోలకొండ గ్రంథాలయం

ప్రతిఫలం

పుటలు ౨౭ వెల. కల్దారు ఒకఅణా

దొరకుస్థలం- ఆంధ్రపబ్లిషింగ్ కంపెనీ, సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్)

శ్రీ నందగిరి వెంకటరావుగారు హైదరాబాదు రాష్ట్రపు తెనుగువారిలో ఉత్తమకథానికల వ్రాయువారు-వారికిచిన్నకథలు వ్రాయుటలో మంచిపేరు వచ్చినది-వారు తరుచుగా వ్రాయరు-కాని వ్రాసినంతవారు ఆంధ్రదేశ మంతటను చిన్నకథల వ్రాయువారిలో ఉత్తమశ్రేణికి చేరువారగుదురు-

ఇక ఈకథలోని శైలివిషయంలో ఒకమాట-వీరిశైలివ్యావహారికభాష-వారు దొంగముల్కి-సర్టిఫికెట్లుపొంద నవసరములేకుండనే నిజముల్కీలు- కాని వారికథలలో వాడినభాష గోదావరిజిల్లా భాష-వ్యావహారికవాదులు ఏ ప్రాంతమువారు ఆప్రాంతవ్యావహారిక భాష నే వాడవలెననికాసించినారు-అటుకాకున్నచో ఉత్తరసర్కారుభాష నే వాడవలెననునిర్బంధము కాని ఊహ కానిలేక "సరదా"కానిఉన్నచో ఆదోళవిధమును గ్రాంధికవాదములను-ఈ "ప్రతిఫలం"లో చేసారు, (చేసినారు) రోజాకిమల్లే (మల్లెఅనగావలెనే యని అర్థము చేసుకోవలెను-కాని నిజామాంధ్రులు మల్లెపూవు అని అర్థము చేసుకొందురు) పొచ్చాక [నిజామాంధ్రము-వచ్చినంక]' వార్త (నగరం గ్రాంధికం. నగం గోదావరి- నిజామాంధ్రము ఒకటి) ఒహ్ నిజామాంధ్రముకు] వెళ్లిపోతోం టే [ని.ఆంధ్రము వెళ్ళిపోతుంటే] తెలీదు- [ని, ఆంధ్రము తెల్వదు.) ప్రొవ్నాడు. (ని-ఆం-, వద్తున్నాడు) ఈవిధంగా ప్రయోగింపబడినవి.ఇది గోదావరీప్రాంతమందలి వ్యావహారికముగనుచేత కృతకభాషఅనిపించుకొనును-మా నిజామాంధ్రమును మంచికిష్టమువచ్చే దానిని వీరు ప్రచారంలోనికి తెస్తే బాగుంటుంది-

కథ తానీషాదుడిపాలనాటిది గోలకొండ ముట్టడిలో విశ్వనాధభట్టు అనువాడు ఇబ్రహీంఖానుఅనుసర్దారుతో కలిసి ద్రోహముచేసి అక్కన్నమాదన్నతలలకోయును-కానితాను భయపడి దెబ్బలుతిని తానీషాఉంపుడుకత్తెయను చేలీబీగదిలో నిదురకును-ఆమెవానిపైదయకలచి చికిత్సచేయించును-వారిద్దరు ప్రేమించుకొందురు- కాని ఆప్పేరు అక్కతమ్ముల ప్రేమ- గోలకొండపడిపోయెను-తానీషా ఖైదయ్యెను- విశ్వనాధభట్టు ఔరంగజేబుకద్దికీడ్వబడెను- నేనేఅక్కన్నమాదన్నతలలుకోసితినని ఏమాత్రమునూనా దొరకునని చెప్పుకొనును-ఇబ్రహీంఖాను తానేచేసితినని చెప్పును-పైగా చేలీబీఅతడు ప్రియుడని తెలిపెను-మేము అక్కతమ్ములవలెవారమన్నా వినలేదు-వారిద్దరిని చితిలో వేసికాల్చిరి- ఆ సమయంలో ఒకబురఖాస్త్రీ వచ్చి అందుపడికాలెను-ఆ ముఖముచూచి ఇబ్రహీంఖాన్ "కల్ప్య" మనెను"అంటే బహుశా ఇబ్రహీంఖాన్ భార్య విశ్వనాధభట్టును ప్రేమించినదై ఆనియు ఆమె కూడాభట్టుచితిలో కాలెననియు అర్థము చేసుకోవలెను-తుదిలో ఈఘట్టముమాత్రము అర్థమగుటలేదు-కథంతాసరసంగా రచింపబడినది. ఒక్కభాషలో తప్పితే తక్కిన విషయాలలో మేము శ్రీనందగిరివారిని ఏమీన్నీ తప్పుపట్టుటకు సాహసించము.

ఇషాయతుల్ ఉలూం

హైదరాబాదులో ఖాదరీయా ఇస్లామిక్ కల్చర్ లో ఇస్లాం ప్రచారసంఘము. ఈసంఘము హైదరాబాదు మత శాఖవారి ఆధ్వర్యములో ౧౩౩౦ హిజిరీలో (అనగా ౩౧ సంవత్సరాల క్రిందట) స్థాపింపబడినది. ముస్లిముల లాభముకొరకై ఇస్లాముసుగురించిముఖ్యగ్రంథాలను ప్రచురించుట దీనియుద్దేశము-ఈసంఘము ఇంతవరకు ౫౦ అరబీఫార్సి, ఉర్దూ గ్రంథాలను ముద్రించినది-

వెంటనే కావలయును

ఎంపైర్ ఆఫ్ ఇండియా

లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

తెలుగుకోస్తాజిల్లాలలో ధారాళమైన షరతులపైని మంచిపలుకుబడి, అనుభవముగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు: బ్రాంచిసెక్రటరీ

ఎంపైర్ ఆఫ్ ఇండియా భీమాకంపెనీ లిమిటెడ్

గ్రామరుస్కూలుయెదుట ఆబిదురోడ్డు, హైదరాబాదు-దక్కన్

టెలిఫోన్ నెం. 2439

ఇసుక సంచులు, ఇటుకగోడలు

మీ ప్రాణములను రక్షింపవచ్చును.

అవి చేయలేనట్లయితే

మావద్ద భీమాచేసినచో మీపైన ఆధారపడియున్న వారిని మేము రక్షింతుము.

ప్రస్తుతము సాధారణ జీవితములకు యుద్ధఅపాయములకు ఆదనపుచార్జీలేదు

ఇంతవరకు చెల్లించిన క్లెయిములు	రు. 26,00,00,000 అకుమించినవి
ములలోయున్న పాలసీలు	రు. 85,50,00,000 అకుమించినవి
1941 కు సంవత్సరాదాయము	రు. 5,00 00,000
నిధులుదాదాపు	రు. 30,00 00,000

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

స్థాపితము 1874 హెడ్డాఫీసు, బొంబాయి.

బ్రాంచి ఆఫీసు: సరస్వతి విలాస్, లక్ష్మీ రోడ్డు, పూనా సిటీ.

ఆఫీసు: మూసాబిల్డింగ్ ఇంపీరియల్ పోస్టాఫీసురోడ్డు హైదరాబాదు-దక్కన్

చలిజ్వరము

ట్రేడుమార్కు

భీతికొల్పుజబ్బును

మలేరియా

నిర్మూలముచేయుటకు

జాండు

మలేరియామిక్శ్చర్

ఉపయోగించుడు

దీనిని వాడుటచే

శీఘ్రకాలములో ఈవ్యాధి

సమూలముగా నివారణయగును

జాండు ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్-బొంబాయి

నైజాం రాష్ట్రపు ఏజంట్లు:

డి. జె. పారిఖ్ అండుకో-సికింద్రాబాద్ (దక్కన్)

జన్ని వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

మాత్రమే దీనిని బాగు చేయగలదు!

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నిశ్చయముగను, సులభముగను, నివారించుటలో పేరెన్నికపొందిన దివ్యౌషధము.

అందరి కెమిస్టుల వద్దను దొరకును.

జన్ని వెంకటరమణయ్య & సన్సు. 1/1, బ్రాడీస్ రోడ్డు, మైలాపూరు, మద్రాసు.

ఇంకను బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి విజయనగరములందు కూడ ఆఫీసులు గలవు.

ట్వీడ్, సిల్కు, షర్టింగులకు అద్వితీయమైన కేంద్రము

ఇక్కడ నాగరికతకు అనుకూలమగుబట్టలు నూర్లకొలది డిజైనులలో దొరకగలవు ఫ్యాక్టరీలలో ఈ ఒక్కదుకాణములోనే నచ్చిన మరియుసరసమైన ధరలలో బట్టలు దొరుకును ఎవ్వరైన ఒకసారి మాదగ్గర కొనినవారు ఎల్లప్పటికి మాగ్రాహకులు అయ్యెదరు. మీరుకూడా మాప్రోత్సాహకును సమానముగా మరియు పరంపరచేయుటకు మాపోషకులవుటకు దయచేయుడు.

آپٹوجی کلاتھ مرچنٹ پتھرگٹی حیدرآباد دکن

P. FENTOJI CLOTH MERCHANT Patherghatti Hyderabad Dn.

377 పేంటోజీ క్లాథ్ మర్చెంట్ పత్థర్‌గట్టి హై-ద.

పోలభ్యము కొరకు

ఫోను నం. 2769 జ్ఞాపకముంచుకొనుడు

లా మెంబరుచే ప్రభుత్వకఠినవిధానసమర్ధనము

శాసనసభలో చర్చ

క్రొత్తఢిల్లీ సెప్టెంబరు ౧౮

దేశములో రాజకీయపరిస్థితినిగురించి అసెంబ్లీలోచర్చలోకడపటిదినము వైస్రాయిగారి కార్యనిర్వాహకసభ్యులగు సర్ సుల్తాను అహమ్మద్ డాక్టర్ అంబేద్కర్, యం-యస్ అనీగారలు పాల్గొనినారు. రాజకీయప్రతిష్టంభనత్వరలో అంతమగుటకుచూడగోరుచున్న వారలకు వీరిసభ్యుల ఉపన్యాసములుచాలనిరుత్సాహకరములైనవి. ఈసభ్యులు మాత్రమే యిచ్చినవి.

భారతీయసభ్యులందరును కఠినవిధానమునే సమర్థించినందువల్ల సర్ రెజినాల్డు మాక్స్వెల్ గారు సంతృప్తి చెందుటకు మంచికారణము ఏర్పడినది-మాక్స్వెలుగారు నేడు అస్వాస్థ్యమువల్ల హాజరు కాలేకపోయెను-నిజముగాచూచినలా మెంబరు చెప్పినట్లు "హోం మెంబరుయొక్క ఉపన్యాసములోని ప్రతిమాటకును సంపూర్ణబాధ్యతను వహించి" కాంగ్రెసులో ఎక్కువ శాతమున్న వారల సలహాను గాంధిగారు అంగీకరించుటకిష్టపడనందువల్ల నేటి కఠినచర్యలను గైకొనుట అవసరమయ్యెనని సర్ సుల్తాను గారు వాదించిరి-ఏపార్టీగాని ఒకచేతిలోతరవారి, ఇంకొకచేతిలో పిస్తోలునుపట్టుకొనివచ్చినప్పుడు ఏప్రభుత్వము గాని ఆపార్టీతో రాయబారము జరుపజాలదనిరి- కొన్ని ప్రాంతములలో-ఉదాహరణార్థము తిరుచినాపల్లి జిల్లాలో తపాలాకచేరీలు కొలోవుటకై ఆవలంబించబడిన పద్ధతులు లా మెంబరు వివరముగ వివరించెను. ఎక్కడగాని అత్యాచారములు జరిగినట్లురుజువుచేయుచో రాష్ట్రీయ ప్రభుత్వములు నిష్పక్షపాతముగా అవసరమైనచర్యలు గైకొనగలరని వారు చెప్పిరి-ఈవిధముగా వారు హోం మెంబరు ప్రతినిధిత్వం వహించిరి- తక్కిన విషయములలో వారు తనఅధికారపదవిలో తనకు చెప్పినట్లుచేసిరి- వారిట్లుచెప్పిరి: క్రిప్సుగారి సూచన ఇంకను చెల్లును-భారతదేశములో కొన్ని ప్రదేశములందు తిరుగుబాటు ఇంకను అణగనంతకాలము నిర్మాణసూచనలమాట ఎత్తవీలులేదు-క్రిప్సుసూచనలను అమోదించియుండినచో స్వరాజ్యము లభించియుండెడిది. అప్పుడు వైస్రాయిగారి వీటో అధికారము విషయములో ఆచారములు వేగముగా వృద్ధిచెందియుండెడివి-లా మెంబరుకు చెప్పవిష్టము లేకదానిని డాక్టర్ అంబేద్కరుగారు చెప్పిరి-అంబేద్కరుగారు పోరాటము చేసినట్లు ఉపన్యసించిరి-దానివల్లఅగ్రహాముకలుగునని జోషీగారు చెప్పిరి- ఆ ఉపన్యాసంలో అంబేద్కరుగారు కాంగ్రెసు పోయినరెండేండ్లలో అహింసను త్యజించిచేసిన ట్లురుజువుచేయ ప్రయత్నించిరి-ప్రతికూలపక్ష ప్రభువులు చేసిన ముఖ్యవిషయము యుద్ధసమస్యను గురించియున్నిచెప్పినను ప్రయోజనము లేకపోయెను-ఇంకను చాలదూరము చర్చలోనిలుపబడి ఆసక్తి వించుచుఅంబేద్కరుగారుఈగ్రూపుంవనాటి శాసనసభలో గెల్చినారనియు, ప్రజలకేమాత్రము ప్రతినిధికాదనియు, నిరోధకవర్గాలు దానికేవిధమైనట్టిసందేశముగు కర్తవ్యముగ ఇచ్చియుండలేదనియు చెప్పిరి-కాబట్టి వైస్రాయిగారి మాటతర్వాతను, వారికార్యసమితిమాట తర్వాతను దానికి వీటోహక్కు-అవసరమనిరి-వైస్రాయిగారు ఆ హక్కు-మశాంతిరక్షణకొరకే ఉపయోగించుచుందురు. అందువల్ల వారిసర్వాధికారులు కార్యసమితిసభ్యులకేమాత్రము ఇష్టముండదనుట ఉత్తమమనిరి-

తర్వాత ఉపన్యసించిన మౌలవీ జాఫర్ అలీ ఖాన్ గారు- లియాఖత్ అలీఖాన్ గారలకు డాక్టర్ అంబేద్కర్ గారిగ్రూపులను భేదించుటలో ఎట్టిశ్రమను లేకుండెను- క్రిప్సురాయబారమునరద్దుచేసి క్రొత్తఎన్నికలను జరిపించవలెనని గవర్నరు జనరలు గారికి పలుమాటలుచెప్పవలసివచ్చు ఆరెండుమాటలు ఒప్పుకొనరు దనిమరిమరి ప్రభుత్వమువారు కార్యక్రమంత్రికి విడదీయకుండ సమాధానమిచ్చుచు వీటుమాత్రముగ కలవారలు. ఎంతతక్కువమందైనను ఈశాసనసభవైస్రాయిగారికార్యసమితిమంచి ఎక్కువప్రజాప్రతినిధియనిచెప్పి అమంత్రిని తిరుగుజవాబులేకుండచేసిరి, వారిఉపన్యాసంలోతక్కువభాగము జిన్నాగారి ఇటీవలప్రకటనను అనుసరించియుండెను. జిన్నాగారు ఇంకొకరకు అ్జెన్ లీకిరా మందా ఉన్నారు-ఇమాంశా కాదిప్ప్యాటీగారు కాంగ్రెసుకోర్కెలలో దాయాదారానికి ఎక్కడ లోకకోళమున్నదనిఅడుగుటలో జిన్నాగారిఅభిప్రాయమునేచెప్పిరి. మామూలుగా చెప్పినట్లేఇప్పుడు మ బ్రిటిషుప్రభుత్వమువారు ముసల్మానుల సహకారమునుకోరుటలేదనిచెప్పిరి- ఈఉపన్యాసంలో సయ్యద్ గులాంభీక్ గారి ఉపన్యాసంలో కంటె కాంగ్రెసువిమర్శ తక్కువగానుండెను. గులాంభీక్ గారు ప్రతికూలపక్షము వారినిగూర్చి మాట్లాడునప్పుడుమామూలుగా పాటించు నిగ్రహమునుకూడ కాలికపించలేదు అనీ గారు చర్చను

గించుచు నిరోధకగారిఉపన్యాసముల అందులో విభిన్నమాటలకొన్నిటితో సహా ఖండించుటయున్న తర్వాతకంటె తక్కువగాని అవివేకములనుసమర్థించుటకును అభయము తానుగాంధిగారు వైస్రాయిగారినిచూచుటకుఅవకాశమీయకుండ అరెస్టుచేయుటవిశేషమాయనువిషయంలో మొదట సందేహించినయభయమిదిరాజకీయవిధానము మంచిది నిరంకుశత్వమనిచెప్పుటకును చాలసేపుపట్టెను. వారట్లుచెప్పుట విచారకరము.

ఆయినముచర్చలో ఒక్కటిమాత్రము స్వష్టమైనదియైనవిషయముండెను. అంతమంది మంత్రులు సభ్యులు ప్రభుత్వవిధానమునుగురించి బాగా అసంతృప్తినిదెబ్బటకధికారులకును అభిప్రాయము కలిగించియుండవచ్చును. (హిందూ)

ప్రభుత్వోద్యోగులకు బాలికలు కరపత్రాలనుపంచుట

పూనా సెప్టంబరు౧౮

బెల్గాంనుండిఇక్కడికివచ్చినవార్తలవల్ల తెలియునదేమనగా, అక్కడి నలుగురు కాంగ్రెసువారలయిండ్లకునోటీసులు అంటించబడినవి. అనలుగురుఆగుప్తదళికీజ్.బాబురావు,థాకూరు,అన్నగురుజ,వాదేకర్-గారలుకనిపించుటలేదట- వారలు నెంటనే అజ్ఞాతముగంతతారీకులోగా అక్కడిపోలీసులఎదుటవచ్చి కనిపించవలెననియు లేనిచో వారలఆస్తికరపరముకొనబడుననియు నోటీసులలో హెచ్చరించబడినది. వీరలను అరెస్టుచేయుటకైపోయినపోలీసులకు వారెంటులుయివ్వబడెను అప్పటినుండివీరలు కనిపించుటలేదు.

కొందరుబాలికలు త్రివర్ణపతాకధారిణులై నిన్న సెంట్రల్ బిల్డింగులో ప్రవేశించి అక్కడి గుమాస్తాలకును,ఇతరప్రభుత్వోద్యోగులకును కరపత్రములనుపంచిపెట్టిరి-ఈకరపత్రములు ప్రభుత్వోద్యోగులనుగురించి చెప్పుచున్నవి ఈబాలికలు సెంట్రల్ బిల్డింగులో పోలీసుఇన్స్పెక్టరు జనరలుగారి ఆఫీసుతప్ప తక్కినఅన్ని ఆఫీసులకుపోయి కరపత్రాలను పంచిపెట్టినతర్వాత శాంతముగా వెళ్ళిపోయిరి (అ-ప్రె)

అరెస్టులు

కాన్పూరు, సెప్టెంబరు౧౮

కాన్పూరుజిల్లాలో బిల్హారుగ్రామంలో నిన్న ౧౧మందికాలువకట్టను మార్చివేసినారను నేరమునకై అరెస్టుచేయబడిరి. (అ-ప్రె)

కాంగ్రెసునిధుల వాడుక నిషేధము

బొంబాయి సెప్టెంబరు౧౮

బొంబాయి ప్రభుత్వమువారు బక్షీరాజా అండ్ కంపెనీవారికిఒకఆజ్ఞ చేసినారు, ప్రభుత్వమువారు మరలఅనుజ్ఞాపించుపరకుఆకంపెనీగారి వద్దనుంచి అఖిలభారత కాంగ్రెసుపరిషత్తువారి డబ్బునుగాని బ్యాంకుపత్రములుగాని ఎవరికైనా యిచ్చుటగాని కూడదనిఆయాజ్ఞలోనున్నది. ఆకంపెనీవారివద్ద అఖిలభారత కాంగ్రెసుపరిషత్తువారు కొంతధనము నుంచినారనియు దానినిఇప్పుడు శాసనబాహ్యమైనఅఖిలభారత కాంగ్రెసు పరిషత్తువారుఉపయోగించుచున్నారనియునమ్ముటకు ప్రభుత్వమువారికిఆధారమున్నదని ఆయాజ్ఞలో తెలుపబడినది.

బొంబాయిపోలీసులు నేడుభారతరక్షణనిబంధనక్రిందఒకవారంటుతో తీసుకొనిపోయి బక్షీరాజా అండుకంపెనీవారివద్దనున్న పుస్తకములను హర్లాలు గారిఖాన్గీలెక్కలను పరీక్షించిరి. అ.ప్రె

తూర్పుఆసియాలో జపాను విజృంభణ

ఇండియామీదనో? సైబీరియామీదనో?

న్యూయార్కు, సెప్టెంబరు౧౮

జనరలు చ్యాంగ్ కైషేక్ చేసిన ప్రకటనలో తూర్పుఆసియాలో జపాను సేనలకు ప్రధానయుద్ధరంగము చైనాకాదు అని చెప్పెను. దీనినిబట్టిచూడగా జపాను సేనలు తమబలమును ఇతర ప్రయోగించి నిలిచియున్నవి. అమెరికాలో అనుకొనుచున్నారు మరికొందరు అమెరికనులు ఇండియామీదగాని సైబీరియామీదగాని జపాను సేనలు విజృంభించునని ఊహించుచున్నారు.

చందా వివరాలు
సంవత్సరము చందా ౭ హాలీ రూపాయలు
ఆరునెలలకు ,, ౪-౦-౦ ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా ౯ కల్దారు
విడిప్రతిక ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions.

Best Medium For Advertisement

Volu 17 — నం ౧౦ | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 24-9-1942

భారతీయ సమస్య అమెరికా వారి ఆదుర్దా

న్యూయార్కు,, సెప్టెంబరు ౨౦

భారతీయ సమస్యను పరిష్కరించుట అవసరమని ఇక్కడ చాలమంది గ్రహించుచున్నారు. దండపద్ధతి తప్ప గత్యంతరము లేదని రుజువగుటకు ముందు భారతదేశమును గట్టి మిత్రదేశముగ చేసికొనుటకై యింకొక ప్రయత్నమును బహుశా ఈ సారి సంయుక్తరాష్ట్రములు చేయవలెనను అభిప్రాయము పలుమారు సూచింపబడుచున్నది. మిత్రులవలె ప్రయత్నించవలెను గాని, విమర్శకులవలె కాదని చెప్పబడుచున్నది. ఎందుకనగా బ్రిటిషు "క్రిప్సు ప్రణాళికలో ఇదియొక ఇవ్వదగినంతవరకు సంపూర్ణముగ న్యాయమైనది, వివేకయుతమైనది" అని "క్రిస్టియన్ సైన్సు మానిటర్" అను పత్రిక సూచించినది. రాయబారము జరిపి భారతదేశమునకు ఇప్పటికంటె ఎక్కువ స్వాతంత్ర్యమును సాధించుటకు మరొక యత్నము చేయవలెనని ఇక్కడివారు తలచుచున్నారు.

మన యుద్ధంఖర్చు

ఇప్పుడు జరిగే ప్రపంచయుద్ధంలో ఈ మధ్యన మా భారతదేశం యెంతఖర్చు చేసిందని నియోగిగారు భారతశాసనసభలో ప్రశ్న వేసిరి. దానికి ప్రభుత్వపక్షమునుండి సర్ రైమన్ మనా గారిట్లు చెప్పిరి.

"౧౯౪౦ ఏప్రిలునుండి ఆగస్టు ౩౧ వరకు లెక్కలలో వ్రాయబడినంతవరకు ౧౨౪ కోట్ల ౨౦ లక్ష ల రూపాయీలు వ్యయమైనవి"

నిలువకుంటే చావు

బెంగాలులో ఒకక్రొత్త ఆజ్ఞ ప్రకటితమైనది. నదిమీద ఎక్కడైనా ఉన్నప్పుడు "నిలువు" అని సిపాయి హెచ్చరించితే వాడు చటుక్కున అక్కడే నిలచిపోవలెను. లేకుంటే వానిని తుపాకితో కాల్చి వేస్తారు. జాగ్రత్త అని ప్రభుత్వ వారు శాసించినారు.

ప్రకటన

ఓరుగల్లుజిల్లా ఆంధ్రమహాసభ కార్యకారిణీ సమావేశం ౩-౧౦-౪౨ చిత్రభానుసంవత్సర భాద్రపద బహుళ ... జిల్లాసంఘ కార్యదర్శియగు శ్రీ యమ్-రామనాథంగారి స్వగృహమందు ఉదయం పదిగంటలకు జరుగును. కావున జిల్లాకమిటీ సభ్యులందరును దయచేయగలరు.

కొ. నారాయణరావు

నోటీసు

సికింద్రాబాదు, మున్సిఫ్‌కోర్టులో

(స్మాల్ కాజ్ సూటు నం. ౧౩ సన్ ౧౯౪౨)

వాది— "చందా రాజన్న హనుమంతరావు" మోండా వర్తకులు, హిస్సాంగంజి, సికింద్రాబాదు, పేరుతో వ్యవహారం సాగించుచున్న చందా రాజన్న

ప్రతివాది— అర్జమ్ చంద్రయ్య, వర్తకుడు, రాపోలు, టప్పా రాపోలు, తాలూకా సిద్దిపేట

దావా— హాలీ రు ౧౧౨-౧-౦ ఇప్పించే కొరకు

పైన చెప్పబడిన ప్రతివాదికి తెలియజేయడము ఏమనగా హాలీ రు ౧౧౨-౧-౦ ను పొందుటకొరకు వాది చేసిన పైదావాలో ౨౯-౯-౧౯౪౨ నాడు వాయిదా వేయబడినది. ఒకవేళ పైన చెప్పబడిన ప్రతివాది పై తేదీనాడు స్వయముగా గాని వకీలుద్వారా కాని హాజరుకానిపక్షమున దావా ఆతనివిరోధముగా (ఎక్సుపార్టీగా) తీర్పు చేయబడును.

[వుత్తరువుప్రకారము]

వి. రంగాచార్ ఎం.ఏ.ఎల్.ఎల్.బి

కె. టి. నరసింహాచార్ బి.ఏ.ఎల్.ఎల్.బి

వాదితరపు వకీల్లు

సికింద్రాబాదు, ౧౮-౯-౧౯౪౨

౧వ పేజీ తరువాయి

స్లోవాకియా — ఈవిధముగా జర్మనులు స్థాపించిన ప్రభుత్వముపై అల్లరి పెట్టుచుండవలెనని పూర్వపు యుగోస్లావు రాజు పీటరు గారు తెలిపినట్టి సందేశముగల పత్రికలు యుగోస్లావులో ప్రజలకై పంచబడినది.

లక్సెంబర్గులో నాజీపాలనను ఎదురుతిరిగిన కొన్ని ట్రేడుయూనియనుల నాయకులు జర్మనుఅధికారులకు ప్రాణాలనే బలియివ్వవలసివచ్చినదట.

నార్వేలో హిట్లరు ఏర్పరచిన ప్రభుత్వము యొక్క ఆజ్ఞను ఉల్లంఘించి నార్వేదేశభక్తులు అక్కడి కార్మికులనందరిని ఆప్రభుత్వము ఏర్పాటు చేసిన ట్రేడ్ యూనియను అన్నిటినుండి రాజీనామా నిప్పింపజేసినారట.

స్విట్జర్లాండులో శత్రువిమానాల రాక హెచ్చరిక

సెప్టెంబరు ౧౯వ తారీకు అర్ధరాత్రి స్విట్జర్లాండులో మూడు పట్టణాలలో శత్రువిమానాల రాక హెచ్చరికలు చేయబడినవి. కారణము తెలియదు.

అమెరికాఖబడము

అమెరికా సంయుక్తరాష్ట్రములో అధికారులకు పట్టుబడిన నాజీకుట్రసంఘమునకు చెందిన ౩౩ మంది జైళ్ళలో శిక్షఅనుభవించుచున్నారు. సెర్లు హార్బరు పై జపానువారు విమానదాడులను మొదటిసారిగ చేయుటకు పూర్వము అమెరికా సంయుక్తరాజ్యములో జర్మనులు, జపానీయులు కలిసి కుట్రచేసినట్లు ఇప్పుడు అధికారులు కనుగొనినారు.

ఈ రాజ్యంలో ఇప్పుడు ౪౦ లక్షల సేవలు తయారగుచున్నారు.

దక్షిణఅమెరికాలోని మెక్సికోలో నేడు శాసనసభలో డిప్యూటీలసభవారు మెక్సికో రాజ్యసేవలు ఉండి శత్రువులచ్చి మీద పడినపుడు ఆత్మరక్షణ చేసికొనుటచాలదని ఏయే సమయ మెక్సికో సేవలను యుద్ధమిపుడు జరుగుచున్న రంగాలలో ఎక్కడికి గాని పంపించవలెనని సెప్టెంబరు ౨౦వ తారీకున తీర్మానము చేసినారు.

టప్పాబసం

ఢాకాకు సంబంధించి మాల్దా నగరుబోర్డు ఆఫీసును సుమారు టప్పాను ౧౭ సెప్టెంబరు నాడు ఒకగుంపు ముట్టడించెను. టప్పాకచ్చేరీని పగులగొట్టి అందలి రికార్డులను కార్డులను, స్టాంపులను అంటుపెట్టిరి. బోర్డుఆఫీసును నిప్పుఅంటించి ధ్వంసం చేసిరి. [ఏ. పి]

జుర్మానా క్రిందికి మోటార్లు

అహమదాబాదులో భారతీబెస్ ముస్లిముగురుకవ్యక్తులు ఊరేగింపు నిషిద్ధమైనా అందు పాల్గొన్నందున వారిని విచారించి జుర్మానాలు జెయిలుశిక్షలు విధించిరి. జుర్మానాలు చెల్లించనందున వారికి సంబంధించిన మూడు మోటారు కార్లను న్యాయస్థానంవారు జప్తి చేయించినారు. [ఏ.పి]

నోటీసు

సికింద్రాబాదు మున్సిఫ్‌కోర్టులో

స్మాల్ కాజ్ సూటునం. ౧౧౩ సన్ ౧౯౪౨

వాది— "చందా రాజన్న హనుమంతరావు," మోండా వర్తకులు హిస్సాంగంజి, సికిందరాబాదు, పేరుతో వ్యవహారం సాగించుచున్న చందా రాజన్న

ప్రతివాది— సూరుబ్బదయ్య, వర్తకుడు, బేగంపేటగ్రామం, ఎక్సైజ్ తాలూకా, అత్రాఫ్‌బల్దాజిల్లా హైదరాబాదు

దావా— హాలీ రు ౧౧౭-౬-౦ ఇప్పించే కొరకు

పైన చెప్పబడిన ప్రతివాదికి తెలియజేయడము ఏమనగా సరకులను గొనినందుకు హాలీ రు ౧౧౭-౬-౦లను పొందుటకుగాను వాది చేసిన పై దావాలో ౨౯-౯-౪౨ నాడు వాయిదా వేయబడినది. ఒకవేళ పై చెప్పబడిన ప్రతివాది పై తేదీనాడు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరు కానిపక్షమున దావా అతనివిరోధముగా (ఎక్సుపార్టీగా) తీర్పుచేయబడును.

(వుత్తరువుప్రకారము)

వి. రంగాచార్ ఎం.ఏ.ఎల్.ఎల్.బి.

కె. టి. నరసింహాచార్ బి.ఏ.ఎల్.ఎల్.బి

వాదితరపు వకీల్లు

సికింద్రాబాదు, ౧౮-౯-౧౯౪౨

చర్చిలుగారికి సర్ విశ్వేశ్వరయ్యగారి సమాధానము

బొంబాయి, సెప్టెంబరు ౧౦

ఇండియాలో కోటీశ్వరులు, ఫాక్టరీల యజమానులున్నారని చర్చిలుగారు తమ ఉపన్యాసములో చేసిన ఆరోపణల నేడు ఇక్కడ జరిగిన ఇండియన్ ఫాక్టరీల యజమానుల సంఘసభలో సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు అధ్యక్షత వహించి చర్చిలుగారికి ఈ రీతిగా జవాబు చెప్పిరి.

కాంగ్రెసుకు వర్తకులసహాయం

భారతదేశ స్వాతంత్ర్యము కొరకు పోరాడుచున్న భారత కాంగ్రెసుపక్షమునకు యిండియాలో కొంతమంది కోటీశ్వరులును ఫాక్టరీల యజమానులును ధనసహాయమును చేయుచున్నారు, అని యీమధ్య పార్లమెంటుసభలో చర్చిలుగారు చెప్పినారు. ఈ రెండువర్గముల వారును కాంగ్రెసుకు ధనసహాయము చేయుచున్నట్లు నేను వినియుండలేదు. వీరు ధనసహాయము చేసిరనుకొన్నప్పటికిని అది దోషము కాజాలదు. బ్రిటనులోని ధనవంతులైన వర్తకులు ఆ దేశములోని రాజకీయపక్షాలకు ధనసహాయము చేయుచునే యున్నారు.

ఆపార్టీలవారు ప్రభుత్వాధికారమును వశపరచుకొని కలిగినపుడు ప్రపంచమందంతటను బ్రిటనులో నిధనవంతులు వాణిజ్యవ్యాపారములకు చాలా రక్షణాలను యిచ్చుచు సహాయము చేయుచున్నారు.

ఇండియాలో పరిశ్రమలింకను చాలా అభివృద్ధి చేయుటకు ఆర్థిక స్వాతంత్ర్యము కలుగవలెను. ఇండియాలో కోట్లకొలది ప్రజలు నిప్పుడు పీడించుచున్న దారిద్ర్యము ప్రస్తుత పరిస్థితులలో మరింత అధికమగుచున్నదే గాని తగ్గుటలేదు. కోట్లకొలది ప్రజలకు కడుపునిండ తిండికూడ లభించుటలేదు. ఈ పరిస్థితులు మారినట్లు చేయుటకే భారతీయులిప్పుడు ప్రభుత్వముతో పోరాటమును జరుపుచున్నారు.

యుద్ధము ముగిసినతరువాత పునర్నిర్మాణము జరగవలెను. అందుకతగిన యేర్పాటులను చేయుటకు ఒక సంఘము నేర్పరచవలెను. ఇండియాలో ఫాక్టరీలుమెందరైనవాటిలో తయారుచేయబడుచున్న యుద్ధసామగ్రులను గురించి అన్ని వివరములను ప్రజలకందరికిని తెలియజేయుచుండవలెను.

అరబీ రేడియో

మరియు ఈక్రింది విధము గా ఇదిఇస్లామిక్ కల్చరులో వ్రాసినారు. హైదరాబాదు ప్రాచ్యవిద్యకు కేంద్రము. అందుచేత అరబీ ఫార్సీ భాషలలో రేడియో ప్రసంగాలు లేనిలోపము తొలగింపబడినందుకు హైదరాబాదు రేడియో శాఖకు ధన్యవాదములు.

... ...

హైదరాబాదు ప్రాచ్యవిద్యకు ... ఆడ్వైజరు మిలటరీ పదవిలో యల్-యన్-గుప్తాగారు నియమింపబడినారు.

నోటీసు

సికింద్రాబాదు మున్సిఫ్‌కోర్టులో

స్మాల్ కాజ్ సూటు నం. ౪౬ సన్ ౧౯౪౨

వాది— "చందా రాజన్న హనుమంతరావు" మోండా వర్తకులు, హిస్సాంగంజి సికింద్రాబాదు, పేరుతో వ్యవహారం సాగించుచున్న చందా రాజన్న

ప్రతివాదులు ౧-వీరమల్లి ఎల్లయ్య, ౨-"వీరమల్లి ఎల్లయ్య తో దపనూవరన్న గారిబిట్టల్" అవుసాపురం, టప్పా రిదుదొడ్డి తాలూకా సిద్దిపేట, పేరుతో వ్యవహారము సాగించుచున్న తోడపనూరి విట్టల్ కల్లు లింగన్న

దావా హాలీ రు ౧౪౩-౨-౬ ఇప్పించేకొరకు

పైన చెప్పబడిన ప్రతివాదులకు తెలియజేయడము ఏమనగా, రావలసిన హాలీ రూ-౧౪౩-౨-౬ పొందుటకుగాను వాదిచేసిన పై దావాలో ౩౦-౯-౧౯౪౨ నాడు వాయిదా వేయబడినది. ఒకవేళ పైన చెప్పబడిన ప్రతివాదులు పై తేదీనాడు స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరుగానిపక్షమున దావా వారివిరోధముగా (ఎక్సుపార్టీ) తీర్పుచేయబడును.

(ఉత్తరువుప్రకారము)

వి. రంగాచార్ ఎం.ఏ.ఎల్.ఎల్.బి

కె. టి. నరసింహాచార్ బి.ఏ.ఎల్.ఎల్.బి.

వాదితరపు వకీల్లు

సికింద్రాబాదు ౨౧-౯-౧౯౪౨

తుపాకితో కాల్చిచంపుటకు మిలిటరీకి అధికారము

కలకత్తా, సెప్టెంబరు ౨౦

డిఫెన్సు చట్టమునను పరించి బెంగాలు ప్రధాన సైనికాధికారి ఈ క్రింది ఉత్తరువును ప్రకటించెను.

ఇకమీద బెంగాలులో మిలిటరీ ఆఫీసర్ల హెచ్చరికకు తగుప్రత్యుత్తరమివ్వక నిలవనివారు ప్రాణాపాయమునకు సిద్ధపడవలసియుండును.

ఒక సైనికోద్యోగి ఒకవ్యక్తిని నిలువుమని హెచ్చరిక గావించినపిమ్మట ఆవ్యక్తి నిలువనిచో అవసరమైన చర్యతీసికొని అతనిని నిలుపుటకు మిలిటరీ ఉద్యోగికి అధికారమున్నది. ప్రాణాపాయము కలుగజేయు చర్యతీసికొనుటకుకూడ మిలిటరీ ఉద్యోగికి అధికారమున్నది.

కాపాడవలసిన ఆస్తికి నష్టము కలుగజేయుటకు ఎవరైనను ప్రయత్నించినను లేక ప్రయత్నమొనర్చుచున్నట్లు కనపడినను సైనికోద్యోగి తగు చర్యతీసికొనుటకు సైనికోద్యోగికి అధికారముండును.

ప్రతిష్టంబ నివారణయత్నములు

హిందూమహాసభ వారు మానరు

బొంబాయి సెప్టెంబరు ౨౦

అ-భా హిందూమహాసభ కార్యదర్శియగు రాజామహేశ్వరదయాళుగారు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు దేశమునందలి ప్రతిష్టంభనము నుతొలగించుటకుగాను వివిధపార్టీలమధ్య సమాధానము కుదుర్చుటకు హిందూమహాసభవారి ఉపసంఘము ప్రయత్నించుచుండగా జైలులో సభా ప్రతినిధులు కాంగ్రెసు నాయకులను చూచి మాటలాడుటకు ఇండియా ప్రభుత్వము వారు నిరాకరించినను ఈ ఉపసంఘమువారు తమ ప్రయత్నము నుకొనసాగించుచునే యుందురు అని చెప్పిరి.

మేజిస్ట్రేటుఇల్లు మాయం

ఉత్తరహిందూస్థానంలో సీతాపూర్ అనుపట్టణం మేజిస్ట్రేటు అయిన అమృతలాల్ ముఖర్జీగారి యొక్క ఇంటిపై అల్లరిమందిపడి దానిని దానిలో నుండే అన్ని వస్తువులను సంపూర్ణముగా అగ్నికాహుతి చేసిరి. అమృతలాల్ గారు ఇంటిలో ఒంటిగా ఉండినందున బ్రతుకుజీవుడా అని బయటపడి ప్రాణాలతో తప్పించుకొనిపోయినాడు. [ఏ-పి]

సికింద్రాబాదు మేజిస్ట్రేటగు ఫర్నాండిజ్ గారికి మరొక సంవత్సరకాలం ఉద్యోగంలో స్థిరపరిచియున్నారు.

... ...

ఉప్పుదాడి

తిరునల్వేలిజిల్లాలో కులశేఖరపట్నంలో ఒక స్థలంలో సర్కారువారి ఉప్పుకొటారున్నది. ౧౯ సెప్టెంబరు నాడు రాత్రి ౧౧ గంటలవేళ ౧౦౦ మంది వరకు కత్తులు, తుపాకులుపట్టుకొని అక్కడకు వచ్చిరి. అక్కడ ఒకపోలీసును కాల్చిరి. లోపల ఉప్పుకొటారులోకి ఇద్దరు స్త్రీవారిని ప్రతిఘటించెను. అందుపై వారిని అనుందించంపివేసిరి.

కడపజిల్లాలోని ప్రొద్దుటూరులో ౨౦ సెప్టెంబరు నాడు ఏడుగురు కాలు అరెస్టయ్యిరి. [ఏ-పి]

హింగోలీలో మాధవరావుమహా, కేశవమహే, శంకరరావుగారల్లు సదర్ బజారులో సత్యాగ్రహం చేయగా పోలీసువారు అరెస్టుచేసిరి.

[దక్కను క్రానికల్]

Printed and Published by ...makrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.